
సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 29 ఫిబ్రవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 126
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ పంచమి రా.2.36, చిత్త ఉ.7.31 వ్యర్జం మ.1.32 నుంచి 3.15 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్మహూర్తం ఉ.10.21 నుంచి 11.07 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు

# జగన్ ఒక బ్లఫ్ మాస్టర్




● టీడీపీ-జనసేన పొత్తు వైసీపీ విముక్త ఏపీ కోసం ● ఇది ప్రజలు కుదిర్చిన పొత్తు..జనం కోరుకున్న పొత్తు ● సినిమా టికెట్ల పేరుతో చిరంజీవిని, దర్శకుడు రాజమౌళిని అవమానించారు ● సొంత చెల్లి, తల్లినీ జగన్ వదిలిపెట్టలేదు ● జగన్ ఒక బ్లఫ్ మాస్టర్ ● అట్టర్ ఫ్లాప్ సినిమాకు సీక్వెల్ ఉండదు ● టీడీపీ-జనసేన విన్నింగ్ టీమ్.. వైసీపీ ఛీటింగ్ టీమ్ ● త్వరలోనే టీడీపీ-జనసేన ఎన్నికల మేనిఫెస్టో ● వైసీపీ అగ్గి రాజేసింది...ఆ అగ్గితోనే వైసీపీని తగలబెట్టడానికి సిద్ధం ● ఆ అగ్గికి వాయువు పవన్ కల్యాణ్ తోడయ్యారు ● పొత్తు గెలవాలి...రాష్ట్రం నిలవాలి, ప్రజల బతుకులు వెలగాలి ● టీడీపీ-జనసేన పొత్తు సూపర్ హిట్ ● తాడేపల్లిగూడెం జెండా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

రాష్ట్రంలో ఒక సైకో ముఖ్యమంత్రి ఉన్నాడంటూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తాడేపల్లిగూడెం సభలో ధ్వజమెత్తారు. విపక్ష నేతలను తిరగనివ్వకుండా చేసేందుకు, మీడియాను కంట్రోల్ చేయడం కోసం జీవో నెం.1 తీసుకువచ్చాడని, మీటింగులను అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాడని విమర్శించారు. గత ఎన్నికల ముందు ముద్దులు పెట్టి, ఎన్నికల తర్వాత పిడిగుద్దులు గుద్దే పరిస్థితికి తీసుకువచ్చాడని అన్నారు. జగన్ ఒక బ్లఫ్ మాస్టర్ అని అభివర్ణించారు. బ్లఫ్ మాస్టర్ అంటే పదే పదే అబద్ధాలు చెప్పడం, తాను చేయని పనులను చేశానని చెప్పుకునేవాళ్లు అని వివరించారు. పూర్వం రోజుల్లో కనికట్టు కట్టేవాళ్లు ఉండేవాళ్లు... అలాంటివాడే ఈ జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. నిన్ననే కుప్పంలో చూశారు. నా నియోజకవర్గం గురించి పేపర్లో వచ్చింది. 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నాను. ముఖ్యమంత్రిగా చేశాను. కుప్పానికి నీళ్లు అంటూ నిన్న ఈ ముఖ్యమంత్రి నాటకాలు వేశాడు.

వివరాలు లోపలి పేజీల్లో

## రష్యాకు ఉ.కొరియా ఆయుధాలు



6 లో

● 6,700 షిప్పింగ్ కంటైనర్లలో ● ప్రతిగా ప్యాంగ్యాంగ్‌కు మాస్కో 9,000 కంటైనర్లలో ఆహార పదార్థాల సరఫరా ● ధ్రువీకరిస్తోన్న దక్షిణ కొరియా

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



5 లో

● ట్రేడింగ్ ప్రారంభమైన కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు ● 790 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 247 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుంది



6 లో

● టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంపీలు, మాతో టచ్‌లో ఉన్నారు ● మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం ● కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో గారడి చేస్తోంది ● రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# మనది రైతు ప్రభుత్వం



2 లో

● రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది ● వైఎస్సార్ రైతు భరోసా నిధులు జమ చేసిన సీఎం జగన్ ● 53.58 లక్షల మందికి రూ.1,078.36 కోట్ల లబ్ధి ● 10.79 లక్షల మందికి రూ.215.98 కోట్ల సున్నా వడ్డీ రాయితీ ● 57 నెలల్లో రైతన్నలకు రూ.1,84,567 కోట్ల లబ్ధి ● వరుసగా ఐదో ఏడాది రైతు ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

## మేడిగడ్డ బాధ్యత ఎన్‌డిఎస్ఏకు



6 లో

● కమిషన్ల కోసం కెసిఆర్ కక్కుర్తి ● నివేదిక రాగానే తదుపరి కార్యాచరణ ● దోషులను వదిలిపెట్టం ● కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలన్నీ గత సర్కార్‌నే తప్పు పట్టాయి ● రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

## మార్చి 7న శ్రీనగర్‌లో ప్రధాని పర్యటన



6 లో

● ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత తొలిసారి కాశ్మీర్ లోయకు మోడీ ● అక్కడ జరిగే భారీ ర్యాలీలో పాల్గొనే అవకాశం ● ఇప్పటికే హైఅలర్ట్ ప్రకటించిన అధికార యంత్రాంగం ● క్రికెట్ దిగ్గజం సచిన్ కాశ్మీర్ పర్యటనపై ప్రశంసలు

## అంతా ఇంతే!




రాష్ట్రానికే కాదన్నా, మనకూడా కీలకమే !

## టోల్ టెండర్లపై ఉక్కు పాదం

● విచారణకు సర్కారు రెడీ ● బాధ్యులపై క్రిమినల్ చర్యలకు సిద్ధం ● హెచ్ఎండిఏ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం ● వివరాల సమర్పణకు జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి ఆదేశం



3 లో

## ప్రత్యేక హోదాపై డిక్లరేషన్



2 లో

● పదేళ్లుగా ఏపీ ప్రజలను బీజేపీ మోసం చేసింది ● మెగా డీఎస్సీ అని సీఎం జగన్ దగా చేశారు ● అధికారంలోకి వచ్చాక హోదాని మోడీ కాళ్ల వద్ద తాకట్టు పెట్టారు ● ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి



2 లో

● సూపర్ 6 పథకాల ప్రచారం ప్రతి గడపను తాకాలి ● ఇల్లు లేని వారికి సొంతిళ్లు నిర్మించే బాధ్యత నాది ● పనితీరు ప్రామాణికంగానే పదవులు ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

## మార్చి 10న అద్దంకి మేదరమెట్ల వద్ద సిద్ధం సభ



బాపట్ల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద మార్చి 3 న నిర్వహించ తలపెట్టిన సిద్ధం మహాసభ స్వల్ప మార్పు చేసి మార్చి 10న నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి తెలిపారు. అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల, పిచ్చుకుల గిడిపాడు జాతీయ రహదారి పక్కన సిద్ధం సభ ఏర్పాట్లను పార్టీ ముఖ్య నాయకులతో కలసి బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మేదరమెట్ల జాతీయ రహదారి వద్ద సుమారు 98 ఎకరాల్లో సభా ప్రాంగణం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సభకు గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల నుంచి 15 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు వచ్చేందుకు ఇప్పటికే 7 లక్షలకు పైగా సంసిద్ధత వ్యక్తం చేశారని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పార్టీ పటిష్ట ఏర్పాట్లు చేస్తోందని, సభా ప్రాంగణం వద్ద అన్ని కనీస వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన భీమిలి, ఏలూరు, రాప్తాడు సిద్ధం సభలు పెద్ద ఎత్తున విజయవంతం అయ్యాయని, ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈ మేరకు ఎన్నికలకు ముందు నిర్వహిస్తున్న చివరి సిద్ధం మహాసభ మరింత విజయవతంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పాలనతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్ర వర్ణాలకు చెందిన పేదలు వైఎస్సార్సీపీని ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. ఏ రాజకీయ పార్టీ, ప్రభుత్వం చేయని విధంగా జగన్ ప్రభుత్వం పాలన అందించిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథ కాలపై ప్రజలకు, కేడర్ కు సిద్ధం సభలో సీఎం జగన్ దిశానిర్దేశం చేస్తారని, సభ సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు.

# మనది రైతు ప్రభుత్వం

**● రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది ● వైఎస్సార్ రైతు భరోసా నిధులు జమ చేసిన సీఎం జగన్**

**● 53.58 లక్షల మందికి రూ.1,078.36 కోట్ల లబ్ధి ● 10.79 లక్షల మందికి రూ.215.98 కోట్ల సున్నా వడ్డీ రాయితీ ● 57 నెలల్లో రైతన్నలకు రూ.1,84,567 కోట్ల లబ్ధి ● వరుసగా ఐదో ఏడాది రైతు ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వరుసగా ఐదో ఏడాది వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం సొమ్మును రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమ చేశారు. రబీ 2021-22, ఖరీఫ్-2022 సీజన్లకు గాను అర్హులైన రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్మును కూడా చెల్లించారు. ఈ రెండు పథకాలకు అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు సాయాన్ని బుధవారం సీఎం జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం. మొత్తం 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు జమ. కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూముల సాగు రైతులకు సాయం. 57 నెల్లలో రైతు భరోసా కింద అందించిన మొత్తం రూ.34,288 కోట్లు. మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా ఒక్కో రైతన్నకు అదనంగా రూ.17,500 ఇస్తున్నామన్నారు.

**రైతు ప్రభుత్వం మనది :** మన ప్రభుత్వం వేసిన ప్రతీ అడుగూ కూడా రైతులు, రైతు కూలీలు బాగుండాలని వేశాం. క్రమం తప్పకుండా వైయస్సార్ రైతు భరోసా కింద సహాయాన్ని అందించాం. పెట్టుబడి సహాయంగా, రైతన్నకు దన్నుగా ఇది అందించాం. రాష్ట్రంలో దాదావు 50శాతం లోవు రైతులన్నకున్న భూమి అర హెక్టారు లోపలే. హెక్టారు లోపల ఉన్న రైతులు 70 శాతం ఉన్నారు. ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కింద కవర్ అయ్యిందన్నారు. పేద రైతుల పక్షపాత ప్రభుత్వం మనది, దీనికి నేను గర్వపడుతున్నాను. సున్నా వడ్డీ కింద కూడా రూ.215.98 కోట్లు విడుదల చేస్తున్నాం. రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నాం. ఇప్పటివరకూ 84.66 లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకూ అందించిన వడ్డీ రాయితీ 2,050 కోట్లు. మొత్తంగా రైతు భరోసా, సున్నా వడ్డీ కింద రైతులకు ఇవాళ విడుదలచేస్తున్న మొత్తం రూ.1,294.38 కోట్లు అందించామన్నారు.

**ప్రతీ అడుగులోనూ రైతన్నలకు తోడు :** ప్రతీ అడుగులోనూ రైతన్నలకు తోడుగా నిలుస్తున్నాం. ప్రతీ పథకం దాదావుగా పేద రైతు కుటుంబానికి అందుబాటులో ఉంచడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఏడాదికి రూ.12500 బదులు వేయి పెంచి రూ.13500 ఇచ్చాం. 50వేల స్థానంలో ఐదేళ్లలో రూ.67,500 ఇచ్చాం. చెప్పినదానికంటే ఎక్కువగా ఇచ్చిన ప్రభుత్వం మనది. రైతు కష్టం తెలిసిన ప్రభుత్వంగా ఈ ఐదేళ్లలో ముందుకు సాగాము. ప్రతీ సందర్భంలోనూ వారికి తోడుగా నిలిచామన్నారు.

**రైతులకు నాణ్యమైన ఉచిత కరెంట్ :** 19 లక్షల మంది రైతులకు 9 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం. ఉచిత విద్యుత్ కింద ప్రతి రైతుకు రూ.45వేల మేర మేలు జరుగుతుంది. ఏడాదికి దాదావుగా రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రైతుల తరవున ఉచిత పంటల బీమాకు ప్రీమియం కడుతున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రం మనది. గతంలో ఎప్పుడూ కూడా రైతుల తరఫున ఎప్పుడూ బీమా ప్రీమియం చెల్లించలేదు. దేశంలో కూడా ఎక్కడా లేదు. రైతులకు ఎక్కడ కష్టం వచ్చినా ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. కేవలం ఈ ఐదేళ్లలో మాత్రమే ఇలా జరిగింది. ఇదొక విప్లవాత్మక మార్పు. నష్టం నుంచి రైతు తట్టుకుని నిలబడి తిరిగి పంటలు వేసుకునే పరిస్థితి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విప్లవాత్మక చర్యగా దీన్ని అమలు చేసిందన్నారు.

**ఆక్వా రైతులకు సాయం :** గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను పెట్టాం. అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను రైతుకోసం పెట్టాం. రైతులకు ఇ-క్రాప్ చేస్తూ అన్నిరకాలుగా ఆదుకుంటున్నాం. విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ కూడా రైతులను చేయిపట్టుకుని నడిపించాం. ఈ ఐదేళ్లకాలంలో మాత్రమే ఇలా జరిగింది. ఆక్వా రైతులకు రూ.1.5కే కరెంటు ఇస్తూ ఆదుకున్నాం. ఆక్వాజోన్లలో ఉన్న ఆక్వారైతులకు తోడుగా నిలిచాం. పాల సేకరణలో కూడా రైతులకు తోడుగా నిలిచాం. రూ.10-20ల వరకూ రైతులకు అధిక ధరలు వచ్చాయి. పాలసేకరణలో ఈ ఐదేళ్ల కాలంలోనే రైతులకు రేట్లు పెరిగాయి. సహకార రంగంలోనే దేశంలోనే అతిపెద్ద సంస్థ అయిన అమూల్‌ను తీసుకు వచ్చి ఈ రంగంలో పోటీని పెంచాం. తద్వారా రైతులకు మేలు జరిగిందన్నారు.

**భూ వివాదాలకు చెక్‌పడుతూ సమగ్ర సర్వే :** 100 సంవత్సరాల క్రితం భూ సర్వే జరిగింది. అప్పటినుంచి రికార్డులు అప్‌డేట్ కాకపోవడం, సబ్ డివిజన్లు జరక్కపోవడం జరిగింది. వివాదాలకు చెక్‌పడుతూ సమగ్ర సర్వే చేపట్టాం. రికార్డులను అప్‌డేట్ చేస్తూ రిజిస్ట్రేషన్ సేవలను గ్రామస్థాయిలో తీసుకు వచ్చాం. 34.77 లక్షల ఎకరాల మీద పూర్తి హక్కులను రైతులకు, పేదలకు కల్పించాం. ఈ ఐదేళ్ల కాలానికి తేడా గమనించాలని కోరుతున్నాను. 87,612 కోట్ల రూపాయలు రైతుల రుణాలు మాఫీచేస్తామని చంద్రబాబు చెప్పారు. బ్యాంకుల్లో బంగారం రావాలంటే బాబే ముఖ్యమంత్రి కావాలన్నారు. దీంతో రైతులు నమ్మి అధికారం ఇస్తే దారుణంగా మోసం చేశారన్నారు. మనం ఈ ఐదేళ్లలో వైయస్సార్ రైతు భరోసా కింద రూ.34వేల కోట్లు ఇచ్చాం. ధాన్యం కొనుగోలుకోసం రూ.65 కోట్లు ఖర్చు చేశాం. ఇదికాక రూ.1.2 లక్షల కోట్లు రైతన్నలకు వివిధ పథకాలు ద్వారా అందించామన్నారు. వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఏపీ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎం వీ యస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారు ఐ తిరుపాల్ రెడ్డి, ఉద్యానవనశాఖ సలహాదారు పి శివప్రసాద్‌రెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి హరికిరణ్, ఉద్యానవనశాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ ఎస్ శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.




IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. ఈ క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఈ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ద్వారా ఆన్‌లైన్‌లో వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://egold.auctiontiger.netలో 02.03.2024, ఉదయం 10:00 నుండి నిర్వహించబడుతుంది. ఏదైనా కారణం చేత ముందుగా పేర్కొన్న తేదీలో ఈ-వేలం నిర్వహించలేకపోతే, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) ఏదైనా తదుపరి తేదీలో ఆ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కును కలిగి ఉంది.

LOAN ACCOUNT NUMBERS : GL18690565, GL21500725, GL18790793, GL22976710, GL27785627, GL18798289, GL26656437, GL18991313, GL27668447, GL19217720, GL26974982, GL19408347, GL27786188, GL19482307, GL28345922, GL19769102, GL26739218, GL20669522, GL20682322, GL22261558, GL25834693, GL30720520, GL24006368, GL24062096, GL27507610, GL24142147, GL28667053, GL24241042, GL24303978, GL27604786, GL24444768, GL24834914, GL24888055, GL28706566, GL25107680, GL30081210, GL25201242, GL28778757, GL25468314, GL25484121, GL25685038, GL25767458, GL25826150, GL25875203, GL26013379, GL26092126, GL26192538, GL26240967, GL27127581, GL27131745, GL28073855.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) IIFL తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. IIFL, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి అయితే ఏ సందర్భంలోనైనా ఈ-వేలం తేదీ వరకు ఎంపికను కలిగి ఉంటారు. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.

సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం IIFL ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.

తేదీ: 29.02.2024
Place : Jagtial
సదరు/-
అధీకృత సంతకం
IIFL ఫైనాన్స్ లిమిటెడ్



IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. ఈ క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఈ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ద్వారా ఆన్‌లైన్‌లో వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://egold.auctiontiger.netలో 02.03.2024, ఉదయం 10:00 నుండి నిర్వహించబడుతుంది. ఏదైనా కారణం చేత ముందుగా పేర్కొన్న తేదీలో ఈ-వేలం నిర్వహించలేకపోతే, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) ఏదైనా తదుపరి తేదీలో ఆ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కును కలిగి ఉంది.

LOAN ACCOUNT NUMBERS : GGL23149542, GL29650418, GL24518990, GL24531273, GL28657526, GL25754012.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) IIFL తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. IIFL, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి అయితే ఏ సందర్భంలోనైనా ఈ-వేలం తేదీ వరకు ఎంపికను కలిగి ఉంటారు. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.

సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం IIFL ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.

తేదీ: 29.02.2024
Place : Sircilla
సదరు/-
అధీకృత సంతకం
IIFL ఫైనాన్స్ లిమిటెడ్



IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. ఈ క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఈ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ద్వారా ఆన్‌లైన్‌లో వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://egold.auctiontiger.netలో 02.03.2024, ఉదయం 10:00 నుండి నిర్వహించబడుతుంది. ఏదైనా కారణం చేత ముందుగా పేర్కొన్న తేదీలో ఈ-వేలం నిర్వహించలేకపోతే, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) ఏదైనా తదుపరి తేదీలో ఆ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కును కలిగి ఉంది.

LOAN ACCOUNT NUMBERS : GL21510764, GL28237700, GL21777845, GL27940576, GL21868104, GL25920265, GL24314273, GL25937153, GL24623247, GL24663591, GL25089509, GL25483935, GL29292962, GL24909609, GL24942825, GL28544328, GL25433688, GL25800415, GL25857256, GL25878709, GL30102938, GL25870797, GL25878455, GL28168434, GL28207113, GL19185846, GL22690483, GL28110889, GL19213233, GL27256925, GL19284017, GL20083277, GL27113868, GL20566316, GL27966867, GL21123030, GL27874452, GL21478598, GL30052162, GL21760931, GL26081621, GL27925755, GL21783153, GL27728445, GL21966702, GL25915894, GL30126122, GL22923492, GL26061845, GL23266574, GL23806259, GL29782858, GL24229467, GL25592870, GL30181209, GL24538070, GL28936723, GL24744904, GL25217176, GL30241049, GL25454116, GL25526234, GL25564978, GL25617703, GL25896439, GL25667731, GL25719789, GL25817383, GL25703875, GL25723407, GL25822578, GL25887796, GL25896661, GL25900930, GL25900964, GL25906933, GL25902935, GL25917815, GL25920914, GL25954171, GL25956868, GL26031194, GL26036101, GL26059445, GL26105002, GL26177469, GL26235660.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) IIFL తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. IIFL, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి అయితే ఏ సందర్భంలోనైనా ఈ-వేలం తేదీ వరకు ఎంపికను కలిగి ఉంటారు. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.

సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం IIFL ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.

తేదీ: 29.02.2024
Place : Peddapalli
సదరు/-
అధీకృత సంతకం
IIFL ఫైనాన్స్ లిమిటెడ్


## తిరుపతి వేదికగా ప్రత్యేక హోదాపై డిక్లరేషన్

**● పదేళ్లుగా ఏపీ ప్రజలను బీజేపీ మోసం చేసింది ● మెగా డీఎస్సీ అని సీఎం జగన్ దగా చేశారు ● అధికారంలోకి వచ్చాక హోదాని మోడీ కాళ్ల వద్ద తాకట్టు పెట్టారు ● ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**




విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచుతోంది. ఎన్నికల్లో ఏదో విధంగా ఉనికి చాటుకునేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తాజాగా అనంతపురంలో ఇందిరమ్మ అభయం పేరుతో నెలకు 5 వేల రూపాయలు పేద కుటుంబాలకు ఇస్తామని తొలి గ్యారంటీ ప్రకటించింది. ఇప్పుడు తిరుపతిలో మరో గ్యారంటీ ప్రకటనకు సిద్ధమవుతోంది. సంక్షేమ కోణంలో తొలి గ్యారంటీ ప్రకటించామని, ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం మార్చి 1న తిరుపతిలో ప్రత్యేక హోదా డిక్లరేషన్ ప్రకటిస్తామని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వెల్లడించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎంత అవసరమో అందరికీ తెలుసని, కానీ ప్రత్యేక హోదా సాధన పై ఎవరికీ చిత్తశుద్ధి లేదని ఆమె ఆక్షేపించారు. రాజకీయం కోసం హోదా అంశాన్ని వాడుకున్నారంటూ చంద్రబాబు, జగన్ పై విమర్శలు ఎక్కుపెట్టారు. అధికారంలో వచ్చాక హోదా ఊసే ఎత్తలేదన్నారు.

**ఏపీకి ప్రత్యేక హోదాపై డిక్లరేషన్ :** తిరుపతిలో మార్చి 1న జరగనున్న బహిరంగ సభ ద్వారా ఏపీకి ప్రత్యేక హోదాపై డిక్లరేషన్ ఇస్తామని ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల తెలిపారు. అధికార వైసీపీ ప్రత్యేక హోదాపై మాటలు మాత్రమే చెప్పిందన్నారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీని హార్డ్ వేర్ హబ్‌గా మారుస్తామని, చమురు రిఫైనరీలు ఇస్తామని మోడీ చెప్పారు. వాటిలో ఒక్కమాటా నిలబెట్టుకోలేదు. పదేళ్లుగా ఏపీ ప్రజలను బీజేపీ మోసం చేసింది. ప్రత్యేక హోదా వచ్చిన రాష్ట్రాలకు పరిశ్రమలు వస్తాయి. తద్వారా ఉద్యోగాలు వస్తాయి. మరి ఏపీకి ఏం వచ్చాయి? కనీసం 10 పరిశ్రమలు కూడా రాలేదు. ఉద్యోగాలు దొరక్క యువత పొరుగు రాష్ట్రాలకు వెళ్తున్నారు. యువత లేని రాష్ట్రంగా ఏపీ తయారవుతోంది. మెగా డీఎస్సీ అని దగా చేశారు. జాబ్ క్యాలెండర్ అని జగన్ యువతను మోసం చేశారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ఓట్లు దండుకున్నారే తప్ప ఎవరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేత లాంటి నిర్ణయాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని షర్మిల వెల్లడించారు.

**మెగా డీఎస్సీ అన్న జగన్ దగా డీఎస్సీ ప్రకటించారు :** మెగా డీఎస్సీ అన్న జగన్ దగా డీఎస్సీ ప్రకటించారని ఏపీసీసీ మండిపడ్డారు. ప్రతిభ ఉన్నా మన బిడ్డలు ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 973కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉన్నా ప్రయోజనం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా సంజీవని కాదని ఎలా చెబుతారని ఆమె ప్రశ్నించారు. అభివృద్ధిలో కూడా కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. మార్చి ఒకటిన తిరుపతిలో జరిగే సభలో ప్రత్యేక హోదాపై డిక్లరేషన్ చేయబోతున్నాం. హోదా అవసరం గురించి అందరికీ తెలిసినా ఏపీలో ప్రధాన రాజకీయ పార్టీలు మాట్లాడవు. గత ఎన్నికలలో హోదాను రాజకీయ ప్రచారం చేసుకున్నారు. లబ్ది పొంది అధికారంలోకి వచ్చాక పోరాటం చేయడం మరిచారు. ఏపీకి ప్రత్యేక హోదా వల్ల కలిగే ఉపయోగం అందరికీ తెలుసు. మోడీ మాట ఇచ్చిన తిరుపతిలో అదే మైదానంలో హోదాపై కాంగ్రెస్ డిక్లరేషన్ చేస్తుంది. పదేళ్లు హోదా కావాలని నాడు బీజేపీ కోరింది వాస్తవం కాదా. ఆ తరువాత ఎన్నికల్లో ఏపీకి ఎన్నో హామీలు ఇచ్చారు. హోదా లేదు, విభజన చట్టంలోని అంశాలను కూడా మరిచారు. అన్నీ అమలు చేశామని బీజేపీ ప్రచారం చేసుకుంటుందన్నారు. ఢిల్లీని తలదన్నే రాజధానిని పదేళ్లల్లో ఎందుకు కట్టలేదు. మోడీ ఏపీకి చేసిన ఒక్క గొప్ప పని అయినా చెప్పగలరా. చంద్రబాబు, జగన్‌లు మాత్రం మోడీకి బానిసలుగా మారారు. ప్రజలను కూడా బానిసలుగా మార్చుతున్నారు. ఏపీ అభివృద్ధిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. పాతిక అడుగులు వెనక్కి వేసేలా చేశారు. మోసం చేసిన బీజేపీపై పోరాటం చేయడమే మరిచారు. హోదా వచ్చిన రాష్ట్రాల్లో వేల పరిశ్రమలు వచ్చాయి.

## వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బాబు సూపర్ 6లో పొందుపరిచిన హామీలను ప్రతి గడపకు వెళ్లి తెలియజేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించారు. సూపర్-6 అనేది పేద, మధ్య తరగతి ప్రజల మేనిఫెస్టో అని అన్నారు. తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్, మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్, దుగ్గిరాలమండలాలకు చెందిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిలతో బుధవారం ఉండవల్లిలో విడివిడిగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజక వర్గంలో రైతాంగం, మహిళలు, యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలను నేతలు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ 2019లో ఎన్నికల సమయంలో కేవలం 20 రోజులు ముందు మాత్రమే మంగళగిరి నియోజకవర్గానికి వచ్చా. దీంతో నియోజకవర్గ ప్రజలకు చేరువ కాలేకపోవడంతోనే ఓడిపోయాం. అయినా ఐదేళ్లుగా మంగళగిరిలో తిరుగుతూ సంక్షేమ కార్యక్రమాలను సొంత నిధులతో అమలు చేస్తున్నా. గెలిస్తే ఇంకెంత సంక్షేమాన్ని అమలు చేస్తానో ప్రజలకు వివరించాలని కోరారు.

అధికారంలోకి వచ్చాక స్థానికంగానే ఉపాధి అవకాశాలు : నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి గతంలో వేరు..ఇప్పుడు వేరు. బూత్, క్లస్టర్, యూనిట్ వారీగా ఎవరు పని చేస్తున్నారో పరిశీలిస్తున్నా. 80 ఏళ్లు పైబడిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. 80 ఏళ్లు ఎవరు పైబడిన వారు ఉన్నారో గుర్తించి వారితో ఓటు వేయించేలా ప్రయత్నించండి. కొంతమంది ఓటర్లు ఉపాధి నిమిత్తం బయటకు వెళ్లి ఉంటారు. వారి ఓట్లు ఉన్నాయా, తొలగించారా, దొంగఓట్లు చేర్చారా అన్నది పరిశీలన జరగాలన్నారు. మంగళగిరిలో నేను గెలిస్తే కాల్వకట్టల వెంబడి ఇళ్లు తొలగిస్తారని తప్పుడు ప్రచారం చేశారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన రాయలసీమ విద్యార్థి జేఏసీ నేతలు



అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాయలసీ మకు చెంది న వివిధ విద్యార్థి సంఘాల నేతలు టీడీపీలో చేరారు. పార్టీ అధినేత చంద్ర బాబు సమక్షంలో బుధవారం రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఛైర్మన్ బి.శ్రీనివాసులు, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బి.నాగరాజు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జేఏసీ నేతలు మాట్లాడుతూ....జాబ్ కేలండర్ పేరుతో వైసీపీ యువతను మోసం చేసిందని, ఈ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి యువత బుద్ధి చెప్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో సి.రాజు(రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ కో కన్వీనర్), కె.చంద్రశేఖర్ (రాయలసీమ యూనివర్సిటీ జేఏసీ కన్వీనర్), జి.లక్ష్మణ్(రాయలసీమ యూనివర్సిటీ జేఏసీ కో కన్వీనర్), పి.వెంకటేష్(ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు), బి.నవీన్ కుమార్(రాయలసీమ విద్యార్థి జేఏసీ), సి.ఏసేవు(ఏపీ నిరుద్యోగుల వేదిక కర్నూలు జిల్లా అధ్యక్షులు), మహబూబ్ బాషా(మైనారిటీ హక్కుల పోరాట సమితి), కె.శ్రీనివాసులు, కె.నవీన్(రాయలసీమ పరిరక్షణ సమితి స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు), బి.మధు తదితరులు చేరారు.


IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. ఈ క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఈ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ద్వారా ఆన్‌లైన్‌లో వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://egold.auctiontiger.netలో 02.03.2024, ఉదయం 10:00 నుండి నిర్వహించబడుతుంది. ఏదైనా కారణం చేత ముందుగా పేర్కొన్న తేదీలో ఈ-వేలం నిర్వహించలేకపోతే, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) ఏదైనా తదుపరి తేదీలో ఆ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కును కలిగి ఉంది.

LOAN ACCOUNT NUMBERS : GL19088184, GL25588663, GL25602795, GL25629520, GL25706680, GL25771179, GL25795333, GL25673306, GL25930795, GL25935725.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) IIFL తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. IIFL, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి అయితే ఏ సందర్భంలోనైనా ఈ-వేలం తేదీ వరకు ఎంపికను కలిగి ఉంటారు. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.

సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం IIFL ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.

తేదీ: 29.02.2024
Place : Adilabad
సదరు/-
అధీకృత సంతకం
IIFL ఫైనాన్స్ లిమిటెడ్



IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. ఈ క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఈ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ద్వారా ఆన్‌లైన్‌లో వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://egold.auctiontiger.netలో 02.03.2024, ఉదయం 10:00 నుండి నిర్వహించబడుతుంది. ఏదైనా కారణం చేత ముందుగా పేర్కొన్న తేదీలో ఈ-వేలం నిర్వహించలేకపోతే, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) ఏదైనా తదుపరి తేదీలో ఆ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కును కలిగి ఉంది.

LOAN ACCOUNT NUMBERS : GL22930959, GL25423997, GL25803787, GL25884631, GL26033523, GL26061153, GL26119760, GL27173240, GL19280264, GL28906238, GL19873780, GL28141809, GL20932501, GL27630570, GL21458713, GL22039824, GL22854152, GL28999128, GL23887072, GL26094134, GL24409839, GL28957171, GL25339339, GL27018400, GL27739930, GL25467765, GL25687103, GL25727912, GL25860929, GL25910591, GL25910594, GL26043492, GL26093480, GL26748610.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) IIFL తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. IIFL, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి అయితే ఏ సందర్భంలోనైనా ఈ-వేలం తేదీ వరకు ఎంపికను కలిగి ఉంటారు. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.

సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం IIFL ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.

తేదీ: 29.02.2024
Place : Karimnagar
సదరు/-
అధీకృత సంతకం
IIFL ఫైనాన్స్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
గురువారం
29 ఫిబ్రవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

1980,90 దశకాల్లో మంచి హుషారైనా, పసందైనా పాటలతో పాటు ఎన్నో యుగళ, విషాద గీతాలను తనకే సాధ్యమైన అజరామమైన, సుమధురమైన గాత్రం తో కోట్లాదిమంది సంగీత ప్రియులను విశేషంగా అలరించిన, సంగీతం అంటే చెవికోసుకునే వారి హృదయాల్ని అమితంగా పరవశింపచేసిన పంకజ్ ఉధాస్ గారి శాశ్వత నిష్క్రమణ దేశ వ్యాప్తంగా వున్న ఆశేష సంగీత ప్రియులకు, అభిమానులకు తీరని లోటు. ఒక విధంగా గజల్ దిగ్గజం, సంగీత వైతాలికుడు, పరిజ్ఞాని అయిన ఈ పంకజ్ ఉధాస్ గారు నింగికేగి,కానరాని లోకాలకు తరలివెళ్లడం అనేది నిజంగా యావత్తు బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమను తీవ్ర విషాదంలో ముంచెత్తింది అనే మాట సత్యదూరం కాదు.ఇక ఆయన వ్యక్తిగత విజయాల విషయానికి వస్తే 1980 లో ' ఆహత్ ' ఆల్బమ్ తో ఆయన తన అత్యంత విలువైన, అమూల్యమైన కెరీర్ ను మొదలుపెట్టి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో 50 కి పైగా గజల్ ఆల్బమ్స్ విడుదల చేశారు ఈ సంగీత అపర మేధావి పంకజ్ ఉధాస్ గారు.అందులో నా కజ్ రే కీ ధార్, చాందీ జై సా రంగ్ హై తేరా సోనే జైసే బాల్, ఆజ్ ఫిర్ తుమ్ పే ప్యార్ అయా, చాహత్ ధేశ్ సే ఆనే వాలే అంటూ ఎన్నో

## గజల్ గంధర్వుడు పంకజ్ ఉధాస్

సూపర్ డూపర్,బంపర్ హిట్స్ పాటలను పాడిన గొప్ప చరిత్ర ఈ పంకజ్ ఉధాస్ గారిది. ఒకవైపు ఒక అత్యంత విజయవంతమైన గాయకుడిగా కొనసాగుతూనే మరోవైపు గజల్స్ లో ఆయన చేసిన అమోఘమైన, అవిరళ కృషికి గాను కేంద్ర ప్రభుత్వం ఆయనను 2006 లో పద్మశ్రీ పురస్కారం తో సత్కరించింది కూడా. అంతేకాదు ఆయన అలపించిన, గానామృతం చేసిన పలు గజల్స్ పాటలను చిన్న, పెద్ద ఆనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కూడా మనస్ఫూర్తిగా ఆరాధించారు,తద్వారా ఎనలేని తన్మయత్వం పొందారు కూడా.ఈ విషాద, బాధాకరమైన సమయాన మన ప్రియతమ ప్రదాని నరేంద్ర మోదీజీ ఆయన గురించి మాట్లాడుతూ ఈ సంగీత మాస్ట్రో పంకజ్ ఉధాస్ గారు లేని లోటు పూడ్చలేనిది అంటూ ఆయనకు గొప్ప కితాబును ఇస్తూ, ఆయనకు అత్యం త ఘనంగా, గొప్పగా నివాళులు అర్పించారు. అదేమాదిరి ఒకప్పటి సూపర్ హిట్ మూవీ ' నామ్ ' లో దర్శకుడు మహేష్ భట్ పంకజ్ ఉధాస్ గారితో పాడించిన ఒక సుమధు-రమైన, శ్రోతలకు వినసొంపైన ' చిట్టీ అయి హై ' అనే గీతాన్ని బీబీసీ రేడియో సహాస్రాబ్ది ' టాప్ 100 ' పాటలలో ఒకటిగా ఎంపిక చేసింది అంటే ఆ పాట ఏ స్థాయిలో శ్రోతలను ఆకట్టుకుందో, ఎంతగా పాపులర్ అయ్యిందో మనం ఇట్టే ఊహించవచ్చు. అంతేకాదు బాలీవుడ్ అగ్ర నటుడు జాన్ అబ్రహమ్, నటిమణులు విద్యాబాలన్, సమీరా రెడ్డి వంటి పేరు మోసిన యాక్టర్స్ కు సైతం తన వినుల విందైనా మ్యూజిక్ వీడియోలతో బ్రేక్ ఇచ్చారు ఈయన గారు అంటే పంకజ్ ఉధాస్ గారి ప్రతిభాసామర్థ్యాలు,గాన మహిమ ఏ పాటిదో మనం ఇట్టే ఒక అవగాహనకు రావొచ్చు.

ఏదిఏమైన ' పుట్టినవారు గిట్టకమానరు ' ఆనే చేదు నిజం మనందరికి బహు బాగుగా విధితం అయిన విషయమే అయినప్పటికీ ఇలాంటి గొప్ప సంగీత సామ్రాట్, కోవిధుడు, గజల్స్ కే ఒక గొప్ప వన్నె తెచ్చిన ఇటువంటి అల్ టైం గ్రేట్ గజల్స్ గాయకుని నిష్క్రమణ భారతదేశ వ్యాప్తంగా వున్న కోట్లాదిమంది సంగీత ప్రియులకు, సంగీతం అంటే పడి చచ్చే వీరాభిమానులకు ఎనలేని లోటును, ఆవేదనను మిగుల్చుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏమైనా గజల్స్ వంటి శ్రోతలను మైమరిపింపజేసే,ఊహ లోకాలలో తేలియాడే లా చేసే ఇలాంటి విశిష్ట రంగంలో ఒక గొప్ప నూతన చరిత్రను తన పేర లిఖించుకొని మరీ అత్యంత కొలహాలంగా స్వర్గానికి పయనమై వెళ్లిన గొప్ప మాస్ట్రో, చెప్పుకోదగ్గ పేరు మోసిన సంగీత విద్వాంసుని శాశ్వత నిష్క్రమణ ఈ యావత్ సంగీత ప్రపంచాన్ని తీవ్ర విషాదంలో, కడు దుఃఖ సాగరంలో ముంచెత్తింది ఆనే మాట ఎవరు కాదనలేని అక్షర సత్యం. ఈ ప్రత్యేక సమయాన తన జీవిత ఆద్యంతం సంగీతమే తన ప్రపంచంగా, శ్వాసగా, నిశ్వాసగా జీవిం చిన ఈ గానసరస్వతీ అయిన పంకజ్ ఉధాస్ గారి పార్థివ శరీరానికి, పవిత్ర ఆత్మకు ఆ స్వర్గం లో శాంతి చేకూరాలని కోట్లాది మంది సంగీత ప్రియులం అయిన మనమందరం మనసా, వాచ, కర్మణ కోరుకుందాం! అమర్ అమర్ రహే, అమర్ రహే సంగీత వైజ్ఞానికుడు, సంగీత చక్రవర్తి పంకజ్ ఉదాస్ గారు!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జగనన్నను సాగనంపడానికి జనం సిద్ధం!



సి. రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి

■ పత్రికా కార్యాలయాలపై దాడులు చేయాలని కార్యకర్తలకు అన్యోపదేశం ■ మీడియా ప్రతినిధుల్ని చావబాదటానికి చొక్కా మడత పెట్టాలని సందేశం ■ రాష్ట్రంలో అమలు జరుగుతున్నది రాజారెడ్డి రాజ్యాంగమే ■ తాతను మించిన మనుమడు అని నేడు చెప్పుకోవాలేమో ? ■ అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే సహేతుకమైన కారణాలు లేకుండా గుడ్డి వ్యతిరేకత ■ కంపెనీలు రాష్ట్రం నుంచి నిష్క్రమించేలా చర్యలు - బెదిరింపులు ■ ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులకి ఇచ్చిన ఉద్యోగాలెన్ని? ■ ఉద్యోగులు కాదంటునే ఉద్యోగజాబితాలో వాలంటీర్ల నియామకపు లెక్కలు

ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయంగా పేర్కొనే ఎమర్జెన్సీ నాటి కాలంలో కూడా ఇంతటి దారుణ సంఘటనలు జరగలేదు. ప్రెస్ సెన్సార్షిప్ విధించి వార్తల్ని తొక్కి పెట్టారేతప్ప పత్రికా కార్యాలయాలపై దాడులు చేయలేదు. మీడియా ప్రతినిధుల్ని చావబాదలేదు. కానీ, ఇపుడు జగన్మోహన్ రెడ్డి పాలనలోని ఆంధ్రప్రదేశ్లో ఉన్నది అత్యయిక పరిస్థితిని మించిన ఉన్మాదాన్ని దేశం యావత్తూ విస్తుపోతూ చూస్తోంది.

చాలాకాలంగా తెలుగుదేశం నేతలు రాష్ట్రంలో అమలు జరుగుతున్నది రాజారెడ్డి రాజ్యాంగమేగానీ అంబేద్కర్ రాజ్యాంగం కాదని ఆరోపిస్తున్నారు. నిజానికి, వారి వాఖ్య వాస్తవిక పరిస్థితుల్ని ఒకింత తగ్గించి చూపినట్లే. ఎందుకంటే, ఒకప్పుడు రాజారెడ్డి రాజ్యాంగం కడప జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లోనే అమలయ్యేది. కానీ, నేడు ఘనతకెక్కిన జగన్ రెడ్డి పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోంది. 'తండ్రిని మించిన కొడుకు' అనేది పాత సామెత. తాతను మించిన మనుమడు అని నేడు చెప్పుకోవాలేమో జరుగుతున్న ఘోరాల్ని చూసినపుడు.

జగన్ రెడ్డి పాలనలోని లోపాల్ని ప్రశ్నించే వారెవరికీ మినహాయింపులు లేవు. వారు దళితులా? బీసీలా? మైనార్టీలా? మేధావులా? మీడియానా? ప్రతిపక్షనేతలా? అన్న పట్టింపులు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేవు. ప్రజాస్వామ్య విలువలు లేని వ్యక్తిని అధికారంలో కూర్చోబెడితే అన్ని వ్యవస్థలు విధ్వంసం అవుతాయని, అన్ని స్థాయిలలో వికృత సంస్కృతి విలయతాండవం చేస్తుందని ఒకప్పటి అమెరికా అధ్యక్షుడైన ఉడ్రోవిల్సన్ 'ఏ స్టడీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్' అనే గ్రంథంలో పేర్కొన్నాడు. 'చెక్స్ అండ్ బ్యాలెన్సెస్' ఉండే ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార యంత్రాంగం కుప్పకూలిపోయిందంటే అందుకు కారణం ప్రజాస్వామ్య, నైతిక విలువల్లేని వారు అధికార పీఠంపై ఉండటమే. ఈ సత్యం గత ఐదేళ్ల ఆంధ్రప్రదేశ్ అనుభవాలను చూస్తే అర్థం అవుతుంది. చాలాకాలంగా, రాష్ట్ర పరిపాలన యావత్తూ ఒకరిద్దరి కనుసన్నల్లోనే సాగిపోతోంది. తిరిగి అధికారంలోకి రావడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి చట్టబద్ధపాలనకు చెల్లుచీటి రాసేసి.. ప్రశ్నించే గొంతుకల్ని నిర్ధాక్షిణ్యంగా నొక్కేస్తున్నారు. జగన్ ప్రభుత్వంలో అసలు 'పరిపాలన'కు అర్థం ఏమిటో ఎవరికీ అంతుబట్టడం లేదు. పొరుగు రాష్ట్రం తెలంగాణకు కొత్తగా ముఖ్యమంత్రి అయిన రేవంత్రెడ్డి 3 నెలల అనుభవంలోనే పరిపాలనలో పరిణితి ప్రదర్శిస్తూ.. గత ప్రభుత్వాలు తెచ్చిన ఉత్తమ విధానాలను, కార్యక్రమాలను కొనసాగిస్తామని పారిశ్రామిక వేత్తలకు, ప్రజలకు భరోసా ఇస్తుంటే.. ఆంధ్రప్రదేశ్లో మాత్రం అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే సహేతుకమైన కారణాలు లేకుండా గుడ్డి వ్యతిరేకతతో, నరనరాన జీర్ణించుకుపోయిన పెత్తందారీ మనస్థత్వంతో కూర్చొన్న కొమ్మనే నరికినట్లు ప్రజావేదికను కూల్చేశారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ పేరిట క్యాంటీన్లు తెరిచి పేదల ఆకలి తీర్చిన 'అన్న క్యాంటీన్'లను ఎత్తేశారు. పేదలకు పండుగ సమయాల్లో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్రాంతి కానుకలు, రంజాన్ తోఫా వంటివి రద్దు చేశారు.

ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి చేసిన తీరని ద్రోహం, క్షమించ రాని నేరాల్లో మొదటిది రాష్ట్రం నుంచి పరిశ్రమల్ని తరిమేయడమే! తమకు కోరిన ముడుపులు ఇవ్వడానికి నిరాకరించారన్న కక్షతో.. లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అమరరాజా లిథియం అయాన్ బ్యాటరీస్, లులూగ్రూప్, బీఆరెట్టి కంపెనీలు, రిలయెన్స్ ఎలక్ట్రానిక్ యూనిట్, కియా అనుబంధ పరిశ్రమలు, ట్రైటాన్ బ్యాటరీస్, ఒంగోలు ఏపీపీ పేపర్, జాకీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ మొదలైన వాటిని రాష్ట్రం నుంచి నిష్క్రమించేలా చేశారు. ఇవన్నీ రావడానికి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేయగా, ఆ కంపెనీలు మొదలైతే ఎక్కడ చంద్రబాబునాయుడికి పేరొస్తుందోననే దుగ్ధతోనే జగన్ రెడ్డి వాటిని పనిగట్టుకొని వెళ్లగొట్టించాడు. తన పగ, ప్రతీకారేచ్ఛతో ప్రజల్ని శిక్షించిన పాలకుడ్ని గతంలో ఎన్నడైనా ఎవరైనా చూశారా? కష్టపడి తెచ్చిన లక్ష పాతిక వేల కోట్ల రూపాయల పెట్టుబడుల్ని అకారణంగా కాలదన్నుకొనే మూరు డెవరైనా ఉంటారా?



పెట్టుబడులు, పరిశ్రమల ఆకర్షణలో వివిధ దేశాలు, దేశంలోని రాష్ట్రాల మధ్య పోటీ ఏర్పడిన నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు ప్రతియేటా పెట్టుబడి సదస్సులను ఘనంగా నిర్వహిస్తున్నాయి. చత్తీస్ఘడ్, ఒడిషా లాంటి వెనుకబడిన రాష్ట్రాలు సైతం 'సమ్మిట్'లను నిర్వహిస్తూ తమ రాష్ట్రాలకు పెట్టుబడులు రప్పించేందుకు కృషి చేస్తుంటే, ఇక్కడ మన రాష్ట్రంలో నీరోచక్రవర్తి ఫిడేల్ వాయించుకొంటూ కాలక్షేపం చేసినట్లు 'బటన్' నొక్కడంలోనే కాలం గడిపేస్తున్నారు. ఆ బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో డబ్బు జమ అవుతున్నదో లేదో ఎవ్వరికీ తెలియదు. బటన్ నొక్కడం ద్వారా అందిస్తున్న డబ్బులో అధికశాతం అప్పుల ద్వారా సేకరించినదే తప్ప, సంపద సృష్టి ద్వారా సముపార్జించినది కాదన్నది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.

పెట్టుబడులు రావాలంటే రాష్ట్రంలో అందుకు తగినవిధమైన అనుకూల పరిస్థితులు ఉండాలి. శాంతిభద్రతలు మెరుగ్గా ఉండాలి. అధికార యంత్రాంగం సహకరించేదిగా ఉండాలి. ఈ రెండూలేని రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే! 2019 ఎన్నికల ముందు డా॥ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగినపుడు.. దానికి నారాసుర పాలనే కారణమని చెప్పి ఎన్నికలలో రాజకీయ లబ్ది పొందారు. కానీ, అధికారంలోకి వచ్చాక.. వివేకా హత్య కేసులో సూత్రధారులు చట్టానికి చిక్కకుండా, దర్యాప్తు సంస్థలకు రకరకాల ఆటంకాలు సృష్టిస్తున్నారు. వివేకానంద రెడ్డి కుమార్తె డా. సునీతమ్మ చేస్తున్న ఆరోపణలు గమనించిన తర్వాత ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు నేరస్థుల చేతుల్లో ఉన్నాయనే భావన కలిగితే అందుకు ప్రభుత్వాన్నే నిందించాలి. తెలుగుభాషలో బోధన ఉండాలని నొక్కి చెప్పిన పాపానికి తమ పార్టీ పార్లమెంట్ సభ్యుడు రఘురామకృష్ణంరాజును కస్టోడియల్ టార్చర్కు గురి చేసిన సంఘటన, కరోనా మాస్క్ కోరిన దళిత డాక్టర్ సుధాకర్ను మానసిక రోగిగా చిత్రీకరించి ఆయనను హింస పెట్టి చనిపోయేలా చేయడం మొదలుకొని చంద్రబాబునాయుడిపై ఎర్రగొండపాలెంలో చేసిన రాళ్లదాడిబీ తెలుగుదేశం సీనియర్ నేతలైన అచ్చెన్నాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమాలను అక్రమకేసుల్లో జైళ్లకు పంపడంబీ సోషల్ మీడియా కార్యకర్త రంగనాయకమ్మ అనే వృద్ధ మహిళను అరెస్ట్ చేయడం వరకు విచ్చలవిడిగా చట్టాన్ని అతిక్రమించిన సంఘటనలు అడుగడుగునా కనపడతాయి. చివరకు అజాత శత్రువుగా అందరి ఆధరాభిమానాల్ని చూరగొనే సీనియర్ లీడర్ ఆశోక్ గజపతిరాజును సైతం వేధింపులకు గురిచేశారంటే ఈ పాలకులను ఏమనాలి? మరోపక్క సొంత పార్టీ నేతలు మాఫియాగా మారి రాష్ట్రవ్యాప్తంగా మైన్సు, ఇసుక, క్వారీల వంటివి కొల్లగొడుతుంటే వారిపై కేసులు ఉండవు. ఆ అక్రమాల్ని బయటపెట్టిన మీడియా ప్రతినిధులపై దౌర్జన్యా లు, దాష్టీకాలు పెరిగిపోయాయి. స్వయంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రతి బహిరంగ సభలో దుష్టచతుష్టయం అంటూ కొన్ని మీడియా సంస్థల యజమానులను దుర్భాలషలాడుతూ, చొక్కాలు మడత పెట్టడంటూ కేడర్ను రెచ్చగొట్టడాన్ని ఏమనాలి? రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉండాలని ఏ పాలకుడైనా కోరుకుంటాడు. కానీ, ఈ ముఖ్యమంత్రి ఉద్దేశం వేరు. అన్ని వర్గాలను భయభ్రాంతులకు గురి చేయాలి. తన నిర్ణయాలను ఎవరూ ప్రశ్నించకూడదు. ప్రశ్నిస్తే.. వారి భరతం పట్టాల్సిందేనన్న లెక్కలో చివరకు న్యాయస్థానాలను, న్యాయ మూర్తులను వదలిపెట్టలేదు. న్యాయస్థానాలు చీవాట్లు పెట్టినా "నేను అన్నిటికి అతీతుణ్ణి" అనే విధానంలో ముందుకు సాగడం ఈ ముఖ్యమంత్రి విషయంలోనే చూస్తున్నాం! రాచరికపు పోకడలతో తన పార్టీకి శాశ్వత అధ్యక్షుడిగా ప్రకటించుకొనే దుస్సాహసానికి పూనుకొని భంగపడిన సంఘటనను ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎలా చూడాలి? ఇటువంటి వ్యక్తి నుంచి ప్రజాస్వామ్య విలువలు, పాలనలో మానవీయత ఆశించడం అత్యాశ అవ్వదా?

రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు, ఇతర సాగునీటి ప్రాజెక్టులు పడకేసిన విధానం చూసినపుడు గుండెలు మండిపోతాయి. విభజన హామీల గురించి కేంద్రాన్ని గట్టిగా నిలదీసిన సందర్భం ఒక్కటీ లేనపుడు, కేంద్రం తెచ్చిన రైతుల వ్యతిరేక బిల్లులకు గంగిరెద్దులా తలూపి బల పర్చినపుడు రాష్ట్రంలో ఉన్నది నపుంసక ప్రభుత్వం అనీ, కేంద్రాన్ని ఏ అంశంలో కూడా గట్టిగా నిలదీసే దమ్ములేదని చిన్నపిల్లాడు కూడా చెబుతాడు. ఎన్నికలముందు కేంద్రం మెడలు వంచేస్తాం అని బీరాలు పలికి కేంద్రానికి మోకరిల్లాల్సిన అవసరం, అనివార్యత ఈ ముఖ్యమంత్రికి ఎందుకు ఏర్పడిందో ప్రజలు అర్థం చేసుకోగలరు. రాష్ట్రంలో రోడ్లు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో స్వయంగా అధికార పార్టీకి చెందిన నెంబర్ 2 విజయసాయిరెడ్డి ఒప్పుకొన్నారు. ఒక్క రోడ్లే కాదు.. అన్నీ అధ్వాన్నమే! మౌలిక సదుపాయాల విస్తరణ లేదు. ఇళ్ల నిర్మాణం, ఉద్యోగాలు, ఉపాధి కల్పన లేదు. అమరావతిని శిధిలం చేయడం వల్ల 2 లక్షల కోట్ల సంపద వృథా అయింది. ముఖ్యంగా, రాష్ట్ర ఖజానాకు జమ కావాల్సిన సొమ్ము ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల అధికార నేతలకు హస్తగతమవుతున్నది. మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి లభిస్తున్నది ఆదాయం 50% అయితే.. మరో 50% ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి పోతోంది. ఇదేకాదు.. ప్రభుత్వ కనుసన్నల్లో జరుగుతున్న ఎర్రచందనం స్మగ్లింగ్, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తామనే సాకుతో 300% మేర భూముల విలువను కృత్రిమంగా పెంచి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారు. ఈ క్రమంలో కలియుగదైవం వేంకటేశ్వరుడు కొలవై ఉన్న తిరుపతిని కూడా పాలక పార్టీ కబ్జా దారులు వదలకపోవడం అందర్నీ కలవర పరుస్తోంది. ఒకవైపు రాష్ట్రం తిరోగమనంలోకి వెళితే.. మరోవైపు అధికార పార్టీకి చెందిన చోటామోటా నేతలు మొదలుకొని బడా లీడర్ల వరకు కోట్లకు పడగలెత్తారు. ఈ దోపిడీ, దుర్మార్గం, రాష్ట్రాన్ని దివాళా తీస్తున్న విధానం భరించలేని స్థాయికి చేరింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లల్లో ఎందులో ప్రగతి చూపించారంటే, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, అరాచకాల్లోనే. పరిపాలనలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశలు, ఆలోచనలను అమలు చేయకుండా సామాజిక న్యాయాన్ని, శాంతిభద్రతల్ని, అభివృద్ధిని పాతరవేసి రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని 125 అడుగులు నిర్మిస్తే మాత్రం ప్రయోజనం ఏముంటుంది? ఐదేళ్లుగా రాష్ట్రం కోలుకోలేనంతగా శిధిలావస్థకు చేరుకొంది. అన్ని వ్యవస్థలకు పట్టిన చెదను వదిలించుకోవడానికి ప్రజల వద్దనున్న ఏకైక ఔషదం 'ఓటు' మాత్రమే. దానితోనే మళ్లీ ప్రక్షాళన సాధ్యపడుతుంది. అందుకు ప్రజలు 'సిద్ధం'గా ఉండాలి.

# పోయిన చోటే వెతుక్కుంటున్న భాజపా



■ గత అసెంబ్లీలో సీట్ల నుంచి భంగపడ్డ బిజెపి ■ పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించాలనే యోచన ■ రిజర్వ్ ఎంపి స్థానాలపై ప్రత్యేక దృష్టి కాంగ్రెస్ బిఆర్ఎస్ కంటే ముందే విజయ సంకల్ప యాత్ర పేరుతో ప్రజల్లోకి ■ కేంద్ర మంత్రులు, జాతీయ నేతలు, ఎంపీలు, రాష్ట్రస్థాయి నేతలు హాజరై ప్రసంగాలు

విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో 9391618181

తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోసం ప్రయత్నించిన భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయి ఎంపీ ఎన్నికలపై ఆశలు పెట్టుకున్న టిఆర్ఎస్. అధికారాన్ని చేజిక్కించుకొని ఎంపీ సీట్లు 14 గెలిపించుకోవాలని కాంగ్రెస్. ఎంపీలను గెలిపించుకొని తెలంగాణ లో భవిష్యత్తు రాజకీయాల్లో చక్రం తిప్పుదామని యోచిస్తున్న బిజెపి. ఇలా ప్రధాన రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలను ప్రసిద్ధ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు వెళ్తున్నారు. అయితే వచ్చే లోక్సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి కనీసం పదికి పైగా ఎంపీ సీట్లు గెలవడమే లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్లు ప్రచారాన్ని ప్రారంభించకముందే ముమ్మరంగా ప్రచారం చేపట్టాలని బీజేపీ భావిస్తోంది. ఆ మేరకు ఆ పోటీలకు అభ్యర్థుల ప్రకటనకు ముందే ఈ నెలాఖరులోగా అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించి ఎన్నికల ప్రచారం చేసేందుకు బీజేపీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించి సభలు నిర్వహించేందుకు సన్నద్ధం మవుతు న్నట్లు తెలుస్తుంది. ఇక ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఆదిలాబాద్, సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సభలను ప్రధాని మోడీ సందర్శించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఆయా సభల కంటే ముందే రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మోడీచేత చేపట్టాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. అయితే ఈ నెల 29న ఢిల్లీలో జరిగే బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో మెజారిటీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ 29న ఇద్దరు ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు, ఐదుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరే అవకాశం ఉంది. వీరి చేరిక ప్రకారం బలాబలాల ఆధారంగా బలమైన అభ్యర్థులుగా నిలిచే వారి పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఫైట్ లో గెలుపే అందరి లక్ష్యం. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ ఢీ అంటే ఢీ అంటున్నాయి. వందకుపైగా నియోజకవర్గాల్లో విజయమే టార్గెట్ గా పని చేస్తున్నాయి. అధికార బీఆర్ఎస్ సంక్షేమం, 9ఏళ్ల పాలన చూపుతుండగా.. కాంగ్రెస్ సిక్స్ గ్యారెంటీ స్కీమ్స్ ను నమ్ముకుంది. ఈ రెండు పార్టీ తీరు ఒకలా ఉంటే.. బీజేపీ వైఖరి మరోలా ఉంది. గత సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన 303 సీట్ల కంటే అధిక స్థానాలు గెలవాలని టార్గెట్ పెట్టుకున్నారు కమలనాధులు. ఇన్ని సీట్లు గెలవాలంటే ఒక్క నార్త్లోనే కాకుండా దక్షిణాది రాష్ట్రాల్లో కూడా కమలం వికసించాలి. కానీ ఉత్తరాది మొత్తాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలిస్తున్న కాషాయ పార్టీకి.. దక్షిణ భారతం మాత్రం అంత చిక్కడం లేదు. బీజేపీ అనుసరిస్తున్న వ్యూహామే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఉత్తరాది మొత్తాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలిస్తున్న కాషాయ పార్టీకి.. దక్షిణ భారతం మాత్రం అంత చిక్కడం లేదు. దక్షిణాది రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో.. బీజేపీ పాగా వేయాలని ఎప్పటి నుంచో వ్యూహాలు రచిస్తున్నారు కమలం నేతలు. కానీ ఉత్తరాదిలో వర్కవుట్ అయినట్లుగా దక్షిణాదిలో మాత్రంలో ఫలించడం లేదు. అందుకే ఈసారి లోక్సభ ఎన్నికల్లో దక్షిణాదిలో పట్టు బిగించేందుకు పక్కా ప్రణాళికతో మిషన్ సౌత్ను రెడీ చేశారు. అంతగా పట్టులేని దక్షిణాది రాష్ట్రాల్లో ప్రచారాన్ని హోరెత్తించాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు నుండి కమలనాథుల వ్యూహం ఒక్కటే. ఈ ఎన్నికల్లో మెజారిటీ మార్కు చేరుకోవడం కన్నా కనీసం పాతిక సీట్లలో గెలిచి రాష్ట్ర రాజకీయాలకు కేంద్రంగా మారాలని భావిస్తోంది బీజేపీ.

ఈ క్రమంలోనే లోక్ సభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ తెలంగాణలో బీజేపీ అగ్రనేతలు వరుస ఎన్నికల పర్యటనలకు సిద్ధమవుతున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 16 సీట్లే టార్గెట్ గా వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించకముందే ముమ్మరంగా ప్రచారం చేపట్టాలని బీజేపీ హైకమాండ్ భావిస్తోంది. పార్టీకి పట్టు లేకున్నా సౌత్లో వ్యక్తిగతంగా విశేష ప్రజాదరణ కల్గిన ప్రధాని మోదీతో సభలు, సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చేవారం తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో కూడా పర్యటించే అవకాశం ఉంది. వాటిలో కొన్ని అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించే అధికారిక పర్యటనలు కాగా, మరికొన్ని పూర్తిగా పార్టీ ఏర్పాటు చేసే ప్రచార సభలేనని తెలుస్తోంది. ఆ మేరకు ఆ పార్టీలు అభ్యర్థులను ప్రకటనకు ముందే ఈ నెలాఖరులోగా అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించి ఎన్నికల ప్రచారం చేసేందుకు బీజేపీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. వచ్చే నెల మొదటివారంలో ప్రధాని ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం సందర్శించి అక్కడ కొన్ని అధికారిక కార్యక్రమాలతో పాటు.. పార్టీ ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొనే అవకాశం ఉంది. జాతీయస్థాయిలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి సానుకూల వాతావరణం ఉందని సర్వేలు వెల్లడించడంతో తెలంగాణలోని రిజర్వుడ్ సీట్లలో టికెట్ల కోసం ఆ పార్టీ నేతల నుంచి పోటీ నెలకొంది. ఆదిలాబాద్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలు ఎస్టీలకు, వరంగల్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి ఎంపీ సీట్లను ఎస్సీ అభ్యర్థులకు రిజర్వు చేశారు. ఆదిలాబాద్ ఎంపీ సీటును సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు ఆశిస్తుండగా, స్థానికంగా ఉన్న నలుగురు బీజేపీ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ నగేష్ అభ్యర్థిత్వం వైపు ఆసక్తి చూపిస్తున్నారని ఆ పార్టీ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. మాజీ ఎంపీ అయిన రమేష్ రాథోడ్ కూడా ఈ సీటును ఆశిస్తున్నారు. ఎంపీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించాలని అనుకుంటున్నా బీజేపీ అధిష్టానం అభ్యర్థులపై కసరత్తు చేస్తోంది. అయితే జహీరాబాద్, పెద్దపల్లి, నల్గొండ, వరంగల్, ఖమ్మం స్థానాలకు అభ్యర్థుల ఎంపిక పెండింగ్లో ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఆదిలాబాద్, సంగారెడ్డి లలో జరిగే సభల్లో ప్రధాని మోడీ పాల్గొంటారని ఆ తర్వాత అమిత్ షా, జేపీ నడ్డా ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. అందులో భాగంగా 29న తొలి జాబితాను ప్రకటిస్తారని తెలుస్తోంది. విజయ సంకల్ప యాత్రల ముగింపు సందర్భంగా హైదరాబాద్లో మార్చి 2న అమిత్ షా సభతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని తొలుత భావించారు. అయితే 2వ తేదీ కాకుండా 4వ తేదీన రాష్ట్రానికి వచ్చేందుకు అమిత్ షా సమయం కేటాయించడంతో అదే రోజు సభను నిర్వహించాలని నిర్ణయించారు.

బీజేపీ నాయకుల మధ్య ఎంపీ టికెట్ల పంచాయతీ నెలకొంది. మహబూబాబాద్ సీటును బీజేపీకి చెందిన హుసేన్ నాయక్ ఆశిస్తుండగా ఇతర పార్టీ నుంచి నేతను చేర్చుకొని టికెట్ ఇవ్వాలని బజ్జీపీ నేతలు భావిస్తున్నారని సమాచారం. మరో వైపు నాగర్ కర్నూల్ సీటు కోసం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారు శృతి ఆసక్తి చూపిస్తుండగా, బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములును పార్టీలోకి చేర్చుకొని టికెట్ ఇవ్వాలని యోచిస్తున్నారు. వరంగల్ సీటు కోసం మాజీ ఐపీఎస్ కృష్ణప్రసాద్ పోటీ పడుతుండగా బీఆర్ఎస్ నాయకుడిని చేర్చుకొని ఆయనను అభ్యర్థిగా రంగంలోకి దించాలని కమలనాథులు భావిస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు చెప్పారు. పెద్ద పల్లి ఎంపీ స్థానం కోసం కుమార్, మిట్టపల్లి సురేందర్ లు పోటీ పడుతున్నారు. ఈ సారి రిజర్వుడ్ స్థానాల కోసం బీజేపీతో పాటు ఇతర పార్టీల నేతలు కూడా ఆసక్తి చూపిస్తుండటం విశేషం. ఇదిలా ఉండగా లోక్సభ ఎన్నికల్లో బీజేపీతో పొత్తుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని, అందుకు బీజేపీ ఢిల్లీనేతలు కూడా సుముఖంగా ఉన్నారంటూ కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ నేతలు, కొందరు రాష్ట్ర మంత్రులు కూడా బీఆర్ఎస్-బీజేపీ మధ్య పొత్తు ఉంటుందని, ఆ రెండు పార్టీల మధ్య రహస్య బంధం కొనసాగుతోందని ఆరోపణలు చేస్తున్నారు. ఒకరిద్దరు బీఆర్ఎస్ నేతలు కూడా బీజేపీతో పొత్తు ఉండవచ్చంటూ చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్తో పొత్తు ప్రచారం బీజేపీ శ్రేణుల్లో అయోమయం, గందరగోళానికి దారితీసింది. ఇదిలాగే కొనసాగితే క్షేత్రస్థాయి-లో ప్రజల అభిప్రాయాలపైనా ప్రభావం పడవచ్చని భావించిన బీజేపీ అప్రమత్తమైంది. బీజేపీ రాష్ట్ర కీలక నేతలు ఎలాంటి పొత్తు ఉండదని పలుమార్లు ప్రకటించారు. ఈ క్రమంలో ఆ పార్టీ అధిష్టానం కూడా రంగంలోకి దిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఏ పార్టీతోనూ ఎలాంటి పొత్తు, సీట్ల సర్దుబాటు వంటివి ఉండబోవని స్పష్టం చేసింది. మరోవైపు భారతీయ జనతా పార్టీ అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ట, శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసి హిందువులను ఓట్లను గంపగుత్తగా వేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ ఆశ నెరవేరుతుందా? లేదా? అనే విషయం తెలియాలంటే మరికొద్ది నెలలు ఆగాల్సిందే.

# బిజినెస్

## కేనన్ నుంచి ఇమేజ్ ప్రెస్ వి 1350 అదిరింది

ఢిల్లీ డిజిటల్ ఇమేజింగ్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న కెనాన్ ఇండియా విన్నూ ఆవిష్కరణలకు కట్టుబడి రెండు బ్రాండ్-న్యూ ఇన్స్టాలేషన్లతో న్యూఢిల్లీలోని కస్టమర్లకు ఇమేజ్ ప్రెస్ వి 1350 ని అందులోకి తీసుకువచ్చింది. ఇటీవల పామెక్స్ 2024 లో ఇమేజ్ ప్రెస్ వి 1350ని ప్రదర్శించింది, ఇది ప్రింట్, లేబుల్ మరియు కన్వర్టింగ్ పరిశ్రమ కోసం ప్రముఖ ప్రింటింగ్ ఎగ్జిబిషన్ మరియు గ్లోబల్ బిజినెస్ ప్లాట్ఫ్రామ్ప ముఖ్యంగా మెరుగైన ఉత్పాదకత, వేగవంతమైన మీడియా స్విచింగ్ సమయం, 70 పూతతో కూడిన కాగితం నుండి 500 పూతతో కూడిన బోర్డు వరకు బహుముఖ మీడియా నిర్వహణ సామర్థ్యాలు, అసమానమైన ఫ్రంట్-టు-బ్యాక్, ప్రింట్ యాక్సిబిలిటీ వంటి పారామితులపై సానుకూల స్పందన వచ్చింది. . ఎగ్జిబిషన్ ఫలితంగా ఉత్పత్తికి అనేక ఆర్డర్లు వచ్చాయి. ఢిల్లీలో ఉన్న ష్రఎర్ప్ డిజిటల్ ప్రింట్స్ ప్రై. లి. - వీ ప్రింట్ ద్వారా ఇన్స్టాల్ చేయడం జరిగింది, ఈ ప్రారంభోత్సవ వేడుక కేనన్ ఇండియాప్రెసిడెంట్ మరియు సిఈఓ మనాబు యమజాకి అధ్యక్షతన జరిగింది






## భారీ నష్టాల్లో సూచీలు

### 6 లక్షల కోట్ల సంపద ఆవిరి

**సెన్సెక్స్ 790 పాయింట్లు, నిఫ్టీ 247 పాయింట్లు చొప్పున నష్టం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలకు భారీ నష్టాలు ఎదురయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ స్టాక్స్లో అమ్మకాలు సూచీలను వెనక్కి లాగాయి. సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 22,200 స్థాయిని కోల్పోయిం ది. సెన్సెక్స్ ఉదయం 73,162.82 స్వల్ప లాభాల్లో ప్రారంభమై.. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,222.29 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 790.34 పాయింట్ల నష్టంతో 72,304.88 వద్ద ముగిసింది. నిఫ్టీ 247.20 పాయింట్ల నష్టంతో 21,951.15 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్లో హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 82.92గా ఉంది. మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్ల మేర హరించుకుపోయింది. వాటి మార్కెట్ విలువ రూ. 386 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82.84వద్ద ట్రేడవగా.. బంగారం ఔన్సు ధర 2034 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**మార్కెట్ పతనానికి కారణాలివే..** అమెరికా నుంచి కీలక గణాంకాలు వెలువడనున్నాయి. జనవరి నెల వ్యక్తిగత వినియోగానికి సంబంధించిన ధరల సూచీ గణాంకాలు వెలువడనున్నాయి. వడ్డీ రేట్ల విషయంలో ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలను ఈ గణాంకాలు ప్రభావితం చేయనున్నాయి.ఆసియా- పసిఫిక్ మార్కెట్లు చాలావరకు నష్టాల్లో ముగిశాయి. ఈ ప్రభావం కూడా మన మార్కెట్లపై ఉంది. విదేశీ సంస్థాగత మదుపరుల అమ్మకాలు కూడా మరో కారణం.ఇటీవల కాలంలో రిటైల్ ఇన్వెస్టర్లు కనిష్ఠాల వద్ద కొనుగోలు చేసి గరిష్ఠాల వద్ద విక్రయించడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో ఆయా స్టాక్స్ విలువలు పెరగడం కూడా ఓ కారణమని మార్కెట్ నిపుణుల చెబుతున్నారు.

## హైదరాబాద్‌లో ఐపీటీవీ సేవలను ప్రారంభించిన ఎక్సీటెల్




హైదరాబాద్ .. వన్ స్టాప్ హోమ్ ఎంటర్టైన్మెంట్ సొల్యూషన్ ఎక్సీటెల్ ఐపిటివి జీ5, సన్ నెక్స్ట, డిస్నీ హాట్స్టార్, సోనీలైవ్, ఆహా టీవీ, నమ్మా ఫ్లిక్స్ వంటి ప్రసిద్ధ ఓటిటి ప్లాట్ఫామ్లను ఏకీకృతం చేస్తుంది. ఇంటర్నెట్ వేగం 400 ఎంబిపిఎస్ వరకు పెరగడంతో ఈ ప్లాన్ వైవిధ్యమైన కంటెంట్ ను అందించడమే కాకుండా భారతదేశం అంతటా హై-స్పీడ్ ఫైబర్ ఇంటర్నెట్ తో హోమ్ ఎంటర్టైన్మెంట్ ల్యాండ్ స్కేప్ ను మారుస్తుంది.హైదరాబాద్‌లో ఎక్సీటెల్ఐపిటీవీని ప్రారంభించిన అనంతరం ఎక్సిటెల్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ వివేక్ రైనా మాట్లాడుతూ ఢిల్లీలో ఎక్సిటెల్ ఐపిటీవీని విజయవంతంగా ప్రారంభించిన హైదరాబాద్ ప్రజలకు అత్యుత్తమ యూజర్ ఎక్స్ పీరియన్స్‌ను అందించాలని చూస్తున్నామని తెలిపారు. సమగ్ర కంటెం ట్ ప్యాకేజీల డిమాండ్ ను గుర్తించిన మేము సాంప్రదాయ టెలివిజన్ ఛానెళ్ల నుండి ప్రీమియం ఓటిటి ఎంపికల వరకు వినోద వీక్షణ అనుభవాన్ని పెంచడానికి ప్రముఖ ఐపిటివి ప్రొవైడర్ ఉల్కా టీవీతో కలిసి పనిచేయాలని నిర్ణయించు కున్నాము. మీ ఇంటి సౌలభ్యంలో అంతరాయం లేని మరియు హై-స్పీడ్ హోమ్ ఎంటర్టైన్మెంట్ యొక్క లగ్జరీని అందించడమే మా లక్ష్యం . అని అన్నారు.


## సెన్‌హైజర్ హెచ్‌డి 490 ప్రో హెచ్ ఫోన్స్



సహకారం మరియు శిక్షణను సులభతరం చేసే అధునాతన ఆడియో టెక్నాలజీకి మొదటి ఎంపిక అయిన సెన్హైజర్, తన సరికొత్త ఓపెన్-బ్యాక్ హెచ్డి 490 ప్రో రిఫరెన్స్ స్టూడియో హెడ్ఫోన్లను విడుదల చేసింది, ఇది ఉత్పత్తి, మిక్సింగ్ మరియు మాస్టరింగ్ కోసం ఉద్దేశించబడింది. సర్క్యుమరల్, డైనమిక్ హెడ్ఫోన్లు అత్యంత ఖచ్చితమైన ధ్వని పునరుత్పత్తి మరియు చాలా విస్తృతమైన మరియు వాస్తవిక ధ్వని దశను కలిగి ఉంటాయి. ఈ ఉన్నతమైన ఖచ్చితత్వం మరియు పరిధి నిర్మాతలు, మిక్సింగ్ మరియు మాస్టరింగ్ ఇంజనీర్లు, అలాగే సంగీతకారులకు, క్లిష్టమైన మిక్సింగ్ నిర్ణయాలకు మరియు ఏదైనా ప్యానింగ్ ప్లేస్మెంట్ సమస్యలను నమ్మకంగా పరిష్కరించడానికి అవసరమైన పారదర్శకతను అందిస్తాయి.

కంట్రీ మేనేజర్ డైరెక్టర్-సేల్స్, విపిన్ పుంగలియా ఈ విషయమై వివరిస్తూ.... మీరు నేటి సంగీత నిర్మాణాలను పది, 20 సంవత్సరాల క్రితంతో పోల్చినట్లయితే, భారీగా పెరిగిన కంప్యూటింగ్ శక్తి మరియు సంక్లిష్టమైన పరామితి ఆటోమేషన్ సంగీతాన్ని రూపొందించే విధానాన్ని ఎలా మార్చాయో మీరు గమనించవచ్చు అనితన ఆలోచనను పంచుకున్నారు. సెన్హైజర్లో ప్రో ఆడియో. ప్రతి తరంలో, ఇంజనీర్లు మరియు సంగీత సృష్టికర్తలు నిరంతరం సరిహద్దులను పెంచుతున్నారు, 'ఆడియో బ్లైండ్ స్పాట్స్' అని పిలవబడే అవకాశం ఉన్న చాలా క్లిష్టమైన మిశ్రమాలను సృష్టిస్తున్నారు. మిక్సు రద్దీగా మరియు బురదగా ఉంటాయి, చాలా ఎక్కువ సాధనాలు ఒకే స్థానంలో కూర్చుంటాయి మరియు వాటి ఫ్రీక్వెన్సీలు పోటీ పడతాయి. ఇంజనీర్ లేదా సంగీత విద్వాంసుడు, ప్రతి వ్యక్తి వాయిద్యం లేదా స్వరాన్ని ప్రత్యేకంగా వినడం కష్టం. ఇది ఒక మంచి స్టూడియో హెడ్ఫోన్ల జత ప్రాముఖ్యతను చూపుతుందన్నారు.

## శాంసంగ్ ఏ15 5జి కొత్త మెమరీ వేరియంటు




గురుగ్రామ్ భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ , ఈరోజు కొత్త స్టోరేజ్ వేరియంట్, 6 జిబి+128 జిబి శాంసంగ్ ఏ15 5జి రూ 16499కి లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త స్టోరేజ్ వేరియంట్ జోడింపు శాంసంగ్ ఏ15 5జి ని కొనుగోలు చేయాలని చూస్తున్న వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించండి. స్మార్ట్ఫోన్ ప్రస్తుతం 8 .ఐబి+256 జిబిమరియు 8 జిబి+128 జిబి స్టోరేజ్ వేరియంట్లలో అందుబాటులో ఉంది మరియు బ్లూ బ్లాక్, బ్లూ మరియు లైట్ బ్లూ అనే మూడు రిఫష్ రంగులలో వస్తుంది. శాంసంగ్ ఏ15 5జి 6.5-అంగుళాల సూపర్ ఎమోలోడ్ డిస్ప్లేను కలిగి ఉంది, ఇది విజన్ బూస్టర్తో మెరుగుపరచబడింది, ఇది 90 రిఫష్ రేట్తో మృదువైన, ప్రకాశవంతమైన మరియు స్పష్టమైన వీక్షణ అనుభవాలను సృష్టిస్తుంది మరియు కంటి సౌకర్యం కోసం తక్కువ బ్లూ లైట్ డిస్ప్లే కలిగి ఉంది.

## 3 వేల ఎకరాల్లో వంతారా




జామ్నగర్, : రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ప్రీ-వెడ్డింగ్ వేడుకలు మార్చి 1 నుండి జామ్నగర్లో ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకల మధ్య జంతువుల పునరావాసానికి అంకితమైన 'వంతారా' ప్రాజెక్ట్ను అనంత్ అంబానీ ప్రారంభించారు. రిలయన్స్ జామ్నగర్ రిఫైనరీ కాంప్లెక్స్లోని గ్రీన్ బెల్ట్లో వంతారా కోసం 3,000 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ ప్రాంతం పచ్చని అడవిలా అభివృద్ధి చెందింది. దేశంలోనే జంతువుల కోసం ప్రత్యేకంగా అంకితం చేసిన మొట్టమొదటి కార్యక్రమం వంతారా. ఈ ప్రాజెక్ట్లో ఇప్పటివరకు 200 ఏనుగులతో సహా వేలాది జంతువులను రక్షించారు. వీటిలో అన్ని రకాల జంతువులు, పక్షులు మరియు సరీసృపాలు ఉన్నాయి. ఖడ్గమృగం, చిరుతపులులు మరియు మొసళ్లతో సహా అనేక జాతులు కూడా పునరావాసం పొందాయి. భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా గాయపడిన లేదా నిర్లక్ష్యానికి గురైన జంతువులను ఇక్కడికి తీసుకొచ్చి వాటిని పూర్తిగా సంరక్షిస్తున్నారు.వంతారా గురించి అనంత్ అంబానీ మాట్లాడుతూ, ఇది నా చిన్నప్పటి కల. కానీ ఇప్పుడు వంతారా నా జీవితంలో ఒక ప్రత్యేక మిషన్గా మారింది. దేశంలోని అంతరించిపోతున్న జాతులను రక్షించడంపై ఇప్పుడు మా దృష్టి ఉంది. మా లక్ష్యాన్ని చేరే క్రమంలో దేశ విదేశాల కు చెందిన పశు వైద్యం మరియు వివిధ రంగాలలో నిష్ణాతులైన వైద్య నిపుణులతో కలిసి పని చేస్తున్నాం. సెంట్రల్ జూ అథారిటీ మరియు ఇతర ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో వంతారా పనిచేస్తుంది.వంతారా వెనుక ఉన్న దృక్పథం గురించి అనంత్ అంబానీ మాట్లాడుతూ, శతాబ్దాలుగా కరుణ అనే స్ఫూర్తి మన సంస్కృతిలో భాగమైంది. ఈ స్ఫూర్తితో మేము ఆధునిక శాస్త్ర సాంకేతికత మరియు వృత్తి నైపుణ్యాన్ని మిళితం చేస్తున్నాము. జంతువులకు సేవ దేవునికి సేవ లాంటిది. అన్నారు.

## వి కస్టమర్లకు ఐఆర్ ప్యాక్ ప్రీ-బుకింగ్ ఆఫర్

కొవిడ్ అనంతర కాలంలో, భారతీయులు విదేశీ విహారయాత్రలకు వెళ్తుండటం బాగా పెరిగింది. ఇది సానుకూల పరిణామమే అయినప్పటికీ పోయిన మరియు తప్పుగా నిర్వహించబడిన సామాను గురించి పెరుగుతున్న ఆందోళనలు అదే స్థాయిలో పెరుగుతుండటం ఆందోళనగా మారింది. నిజానికి, ఎయిర్పోర్ట్ ట్రాన్స్పోర్ట్ కమ్యూనికేషన్ మరియు ఐటిలో ప్రపంచం లోని ప్రముఖ స్పెషలిస్ట్ సీటా నివేదిక ప్రకారం, 2022 లో 26 మిలియన్ల లగేజీ ఆలస్యమైనట్లు, పోయినట్లు లేదా పాడైపోయాయని కనుగొంది. నేడు, సమర్థవంతమైన సామాను నిర్వహణ అనేది మొత్తం ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి కీలకంగా దృష్టి కేంద్రీకరించిన ప్రాంతంగా మారింది. ప్రయాణీకుల సామాను భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడానికి అనేక పరిష్కారాలను రూపొందించాలని చూస్తున్నందున, ప్రముఖ టెలికాం ఆపరేటర్ అయిన వి , యు ఎస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బ్లూ రిబ్బన్ బ్యాగ్స్తో భాగస్వామ్యం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేని ప్రయాణ అనుభవాలను వి పోస్ట్పెయిడ్ అంతర్జాతీయ ప్రయాణికుల కోసం అందిస్తుంది. వి పోస్ట్పెయిడ్ వినియోగదారులు ఏప్రిల్ 7, 2024లోపు ప్లాన్ చేసిన ప్రయాణం కోసం ఇంటర్నేషనల్ రోమింగ్ ప్యాక్ని ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు మరియు ఆలస్యమైన లేదా పోయిన బ్యాగేజీకి కాంప్లిమెంటరీ కవర్ని పొందవచ్చు. ఈ సేవ బ్యాగ్కు రూ. 19,800 పరిహారం ను ఫిర్యాదును సమర్పించిన తర్వాత 96 గంటలకు మించి లగేజీ ఆలస్యమైనా లేదా కనుగొనబడకపోయినా అందిస్తుంది. ఈ ప్రత్యేకమైన ఆఫర్ 2024 ఫిబ్రవరి 26 నుండి మార్చి 21, 2024 వరకు 10 రోజులు 3999, 14 రోజులు 4999 మరియు 30-రోజులు 5999 ఎంపిక చేసిన అపరిమిత అంతర్జాతీయ రోమింగ్ ప్లాన్లపై పరిమిత వ్యవధి వరకు చెల్లుబాటు అవుతుంది.


### హర్యానాలో నైట్ షిఫ్ట్‌లో పనిచేసేందుకు

## మహిళలకు అమెజాన్ ఇండియా అవకాశాలు



అమెజాన్ ఇండియా నేడు హర్యానాలోని దాని పెద్ద సార్ట్ సెంటర్లో ఉమెన్ ఇన్ నైట్ షిఫ్ట్స్ (విన్స్)ని ప్రారంభిస్తున్నామని ప్రకటించింది. అమెజాన్ ప్రస్తుత కార్యక్రమాలతో పాటు, విన్స్ అనేది మహిళలకు సురక్షితమైన, సహాయక పని వాతావరణాన్ని అందిం చేలా రూపొందించింది. వివిధ షిఫ్టులలో పని చేసేందుకు పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన అవకాశా లను అందిస్తూ, అందరినీ కలుపుకొని పోవడాన్ని సమ ర్థించేలా ఈ విధానాన్ని కంపెనీ జారీలోకి తీసుకువచ్చిం ది. అధికారుల సహకారంతో కంపెనీ ఇప్పటికే తమిళనా డు, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, పంజాబ్ మరియు ఇప్పుడు హర్యానాలోని ఎంపిక చేసిన సైట్లలో మహిళల కోసం నైట్ షిఫ్ట్ కార్యకలాపాలను విజయవంతంగా ప్రారంభించింది. కార్యాలయంలో మహిళలుఎదుర్కొనే అడ్డంకులను పరిష్క రించడంతో పాటు, వారికి సమాన అవకాశాలను సృష్టిస్తున్నామని మేము ధీమాతో ఉన్నాం. మహిళలు రాత్ర షిఫ్టులలో పని చేసేందుకు మద్దతు ఇస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని అమెజాన్ ఇండియా లోని హెచ్ఆర్, ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ లిజు థామస్ అన్నారు. అమెజాన్ ఇండియా విన్స్ ప్రారంభించడం ద్వారా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మా ఉద్యోగులు మరియు సహచరులకు సురక్షితమైన పని వాతావరణాన్ని పెంపొందించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. రాత్ర షిఫ్టులలో పని చేసే వారికి రవాణా సౌకర్యాలు, పని చేసే వారి కోసం మెరుగైన భద్రతా ఏర్పాట్లు వంటి సమగ్ర చర్యలతో, మా సహచరుల భద్రత, శ్రేయస్సుకు మేము ప్రాధాన్యత శ్వనిస్తాము. మేము ఈ కార్యక్రమాన్ని హర్యానాలోని ఇతర సైట్లకు విస్తరించాలని భావిస్తున్నాము. వైవిధ్యమైన, సురక్షితమైన పని వాతావరణం కోసం మా నిబద్ధతను బలోపేతం చేస్తాము అని వివరించారు.


## విజయవాడలో హిమాలయ ఆప్టికల్స్ ప్రారంభం




విజయవాడ: 1935 నుంచి ఆప్టికల్ రిటైల్ రంగంలో అగ్రగామిగా రాణిస్తున్న హిమాలయ బ్రాండు వారసత్వంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిమాలయ తమ 8వ స్టోర్ ను విజయవాడ నగరంలోని బెంజ్ సర్కిల్, సాయి నగర్ వద్ద ప్రారంభిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఖాతాదారుల సంతృప్తి మేరకు కంటి దృష్టికి అవసరమైన అనేక అత్యుత్త మమైన కళ్ళ అద్దాలు విలాసవంతమైన కళ్ళ జోళ్ళను హిమాలయ ఆప్టికల్స్ తరతరాలుగా అంది స్తున్నదన్నారు. కంటి చూపుకు కావలసిన అనేక పరిష్కారాలను సూచించుటలో హిమాలయ బ్రాండ్ సుస్థిరత కలిగి ఉందన్నారు. విజయవాడలో ప్రారం భిస్తున్న హిమాలయ ఆప్టికల్ స్టోర్ విస్తృత శ్రేణి కళ్ళ అద్దాలను ప్రదర్శి స్తుందని, సమకాలీన పోకడలకు అనువైన అద్భుతమైన కళ్ళ అద్దాలు సేకరణలు ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. విలాసవంతంగా ధరించు స్టయిలిష్ సన్ గ్లాసెస్ నుంచి వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ వరకు అన్ని రకాల కళ్ళ జోళ్ళు విస్తృతంగా ఈ స్టోర్ నందు లభిస్తాయి అని తెలిపారు. రేబాన్, ఒక్లే, వోగ్, కెరేరా, పిలా, ఎంపోరియో ఆర్మని, ఎస్ప్రిట్ వంటి 60 పైగా ప్రఖ్యాత బ్రాండ్ల కళ్ళ జోళ్ళు హిమాలయ అందిస్తుందని చెప్పారు.

### హ్యుందాయ్ మోటార్ ఇండియా లక్ష్యం

## ఆర్ఈ 100 బెంచ్‌మార్క్



గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 2025 నాటికి ఆర్ఈ 100 బెంచ్మార్కును సాధించాలనే లక్ష్యంతో సుస్థిరత పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. కంపెనీ ప్రస్తుతం దాని ఇంధన అవసరాలలో 64% పునరుత్పాదక వనరులను ఉపయోగించి పూర్తి చేస్తుంది మరియు 100కి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలోని చాలా ఆటోమేకర్ల కంటే % మార్కు ముందుంది. ఆర్ఈ100 అనేది క్లైమేట్ గ్రూప్ ద్వారా గ్లోబల్ కార్పొరేట్ పునరుత్పాదక శక్తి చొరవ, 100% పునరుత్పాదక విద్యుత్కు కట్టుబడి ఉన్న వందలాది పెద్ద మరియు ప్రతిష్టాత్మక వ్యాపారాలను ఒకచోట చేర్చింది. హుదయ్ చీఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫీసర్ గోపాల కృష్ణన్ మాట్లాడుతూ మా కార్యకలాపాలు పర్యావరణం మరియు మన సమాజాల పట్ల బలమైన బాధ్యతతో నడపబడుతున్నాయి. మేము ఈ క్రియాశీలక పాత్రను దీర్ఘకాలిక స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు దోహదపడే అవకాశంగా చూస్తాము. మా సుస్థిరత కార్యక్రమాలు కార్బన్ న్యూట్రాలిటీ మరియు ఎనర్జీ ట్రాన్సిషన్, సర్క్యులారిటీ, క్లీన్ టెక్ ఉత్పత్తులు మరియు సేవలు, కార్యాచరణ పర్యావరణ సామర్థ్యం మరియు సహజ మూలధన పరిరక్షణపై దృష్టి సారించాయి.

### బిల్ గేట్స్‌కు

## కిస్ హ్యూమానిటేరియన్ అవార్డు 23



భువనేశ్వర్ : ప్రముఖ ప్రపంచ పరోపకారి, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు మరియు బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ కో-చైర్ బిల్ గేట్స్ తన దాతృత్వ కృషికి గణనీయమైన గుర్తింపుగా కిస్ హ్యూమానిటేరియన్ అవార్డు 2023తో సత్కరించారు. ఫిబ్రవరి 28, 2024న, ఒడిశాలోని భువనేశ్వర్లో, ప్రపంచ ఆరోగ్యం మరియు విద్యను పెంపొందించడంలో మరియు అసమానతను తగ్గించే లక్ష్యంతో వినూత్న సాంకేతిక పరిష్కారాల ద్వారా వాతావరణ మార్పులను పరిష్కరించడంలో మిస్టర్ గేట్స్ చేసిన అసమానమైన కృషికి గుర్తింపుగా ఈ వేడుక జరిగింది.ఈ అవార్డు వేడుకలో పూర్వ విద్యార్థులతో పాటు కైట్ మరియు కిస్ సిబ్బంది మరియు విద్యార్థులు వర్చువల్ భాగస్వామ్యాన్ని ప్రదర్శించారు. కైట్, కిమ్స్, కిస్ సంస్థల వ్యవస్థాపకుడు ప్రొఫెసర్. అచ్యుత సమంత మాట్లాడుతూ, బిల్ గేట్స్కు కిస్ హ్యూమానిటేరియన్ అవార్డును అందించడం అతని అసాధారణమైన సేవలను గౌరవించడమే కాకుండా ఈ గుర్తింపు యొక్క ప్రతిష్టను పెంచుతుంది. అతని అంగీకారం ప్రపంచవ్యాప్తంగా మానవతావాద పనికి కొత్త బెంచ్మార్కును సెట్ చేస్తుంది. బిల్ గేట్స్ మా అవార్డు గ్రహీతల జాబితాలో చేరడం మాకు గొప్ప గౌరవం. అన్నారు. ఈ కార్యక్రమంలో మినిస్టర్ కౌన్సెలర్ గ్రాహం మేయర్, యుఎస్ ఎంబసీ న్యూఢిల్లీ; ఫ్రాంక్ తల్లుటో, పొలిటికల్ ఆఫీసర్ హైదరాబాద్; ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని యూఎస్ ఎంబసీ పొలిటికల్ అడ్వైజర్ అనంత్ సుకేష్, పొలిటికల్ స్పెషలిస్ట్ యూఎస్ కాన్సులేట్ హైదరాబాద్ శ్రీమాలి కారి తదితరులు పాల్గొన్నారు.

### రెయిన్‌బౌ చిల్డ్రన్స్ హాస్పిటల్ సందర్శించిన

## ఆస్ట్రేలియా ఆరోగ్య మంత్రి



హైదరాబాద్ రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్, హైదరాబాద్‌ను ఆస్ట్రేలియా ఆరోగ్య మంత్రి, అంబర్-జాడే శాండర్సన్ సందర్శించారు. రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు వెస్ట్రన్ ఆస్ట్రేలియాలోని గౌరవప్రదమైన హెల్త్కేర్ సంస్థల మధ్య హెల్త్ స్కిల్లింగ్ రంగంలో సహకారానికి అవకాశాలను వెతకడం ఈ సందర్శన లక్ష్యం.వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రభుత్వ వ్యూహాత్మక సలహాదారు (ఇండియా) డాక్టర్ పాడీ రామనాథన్, ఆరోగ్య నైపుణ్యంలో సంభావ్య సహకార మార్గాలను వెల్లడిస్తూ విలువైన సమాచారం అందించారు మరియు పిల్లల సంరక్షణలో అత్యుత్తమ కేంద్రంగా రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ను గుర్తించాలని సూచించారు.ఆస్ట్రేలియా ఆరోగ్య మంత్రి, గౌ అంబర్-జేడ్ శాండర్సన్ ఆసుపత్రిలో పలు సౌకర్యాలను పరిశీలించిన తర్వాత, ఆమె యాజమాన్యంను ప్రశంసించారు, ఆదర్శప్రాయమైన రీతిలో, హాస్పిటల్ నిజంగా అత్యుత్తమమైన రీతిలో ఉందని అభినందించారు. మాతృమూర్తులు మరియు శిశు ఆరోగ్యంలో ఆసుపత్రి అందిస్తున్న సంరక్షణ నాణ్యత మరియు పని పరిమాణం అభినందనీయం అని పేర్కొన్నారు. వైద్యులు మరియు నర్సుల సహకారం మరియు మార్పిడి కోసం తాను ఖచ్చితంగా ఒక అవకాశాన్ని చూస్తానని ఆమె పేర్కొన్నారు .

## దక్షిణాసియాలో మారియట్ ఇంటర్నేషనల్ రికార్డు



ముంబై, - మారియట్ ఇంటర్నేషనల్, ఇంక్. దక్షిణాసియా పట్ల తన దీర్ఘకాలిక నిబద్ధతను మునుపటి సంవత్సరం మరియు 2024 ప్రారంభం నుండి ఇప్పటి వరకు 28 సంతకం చేసిన ఒప్పందాలతో పునరుద్ఘాటించింది, దానికి 4,600 గదులు జోడించబడ్డాయి అభివృద్ధి పైప్లైన్. ఇది ప్రస్తుతం 17 విభిన్న బ్రాండ్లలో 160 ఆపరేటింగ్ ప్రాపర్టీల యొక్క విభిన్న పోర్ట్ఫోలియోను ఉన్న ప్రాంతంలో 2024లో, మారియట్ ఇంటర్నేషనల్ జనవరి 2024 ప్రారంభంలో దక్షిణాసియాకు మాక్స్‌బ్రాండ్ అరంగేట్రం చేసిన తర్వాత 14 హోటళ్లను ప్రారంభించనుంది.దక్షిణాసియాలో మారియట్ ఇంటర్నేషనల్ యొక్క వ్యూహాత్మక విస్తరణ ప్రాంతం యొక్క ప్రయాణ మరియు పర్యాటక రంగంలో బలమైన వృద్ధిని పెంపొందించడానికి మా నిబద్ధతను పటిష్టం చేస్తుంది అని చైనా, మారియట్ ఇంటర్నేషనల్ మినహా ఆసియా పసిఫిక్ అధ్యక్షుడు రాజీవ్ మీనన్ అన్నారు. వ్ల ఈ ప్రాంతంలోని మా అతిథులు మరియు వాటాదారుల కోసం అనుభవాలు మరియు ప్రయోజనాలను సృష్టించడానికి మాకు మంచి స్థానం కల్పిస్తాయి. అన్నారు. కొత్త మార్కెట్లలోకి మారియట్ ఇంటర్నేషనల్ బ్రాండ్ల పోర్ట్ఫోలియోను ప్రారంభించడం ద్వారా, నేటి ప్రయాణికుల డిమాండ్లను తీర్చడానికి మేము అత్యుత్తమ అనుభవాలను అందిస్తున్నాము, అని మారియట్ ఇంటర్నేషనల్, సౌత్ ఆసియా రీజినల్ వైస్ ప్రెసిడెంట్ డెవలప్మెంట్ కిరణ్ అండికోట్ నొక్కిచెప్పారు.

## మార్చి4న ఆర్ కె స్వామి లిమిటెడ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్




ఆర్ కె స్వామి లిమిటెడ్ (కంపెనీ లేదా ఇష్యూయర్), 2024, మార్చి 4, సోమవారం నాడు తమ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ను తెరవాలని ప్రతిపాదించింది. ముఖ విలువ రూ. 5 కలిగిన ఒక్కో ఈక్విటీ షేర్కు (షేర్ ప్రీమియంతో సహా) రూ. 270 నుండి రూ. 288 వరకు ప్రైస్ బ్యాండ్ నిర్ణయించబడినది. కనీసం 50 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 50 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు . యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ శుక్రవారం, మార్చి 1, 2024. బిడ్/ఆఫర్ సబ్స్క్రిప్షన్ కోసం సోమవారం, మార్చి 4, 2024న తెరవబడుతుంది మరియు బుధవారం, మార్చి 6, 2024న ముగుస్తుంది. ఈ ఆఫర్లో రూ. 1,730 మిలియన్ల వరకు ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ మరియు గరిష్టంగా 8,700,000 ఈక్విటీ షేర్ల ను ఆఫర్ ఫర్ సేల్ గా అందుబాటులో ఉంచనున్నారు.

సూర్య
విజయవాడ
గురువారం
29 ఫిబ్రవరి 2024


# మన చేనేత వస్త్రాలకు మరేదీ సాటి



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ చేనేత వస్త్రాల విశిష్టత అసామాన్యమైనదని, ఇక్కడి నేత వస్త్రాలకుండే అసాధారణమైన గొప్పదనాన్ని మరెక్కడా చూడలేమని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. అంతర్జాతీయ వస్త్రప్రదర్శన భారత్ టెక్స్ 2024లో ఏపీ పెవిలియన్ ను మంత్రి బుగ్గన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ ను క్షుణ్ణంగా పరిశీలిం చారు. అప్కో, లేపాక్షి స్టాల్స్ ను సందర్శించి బి2బి వ్యాపార సరళిని తెలుసుకున్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన చేనేత ఉత్పత్తుల నాణ్యత, విశిష్టతల గురించి స్టాళ్ల నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చేనేత కార్మికులను ఆదుకోవడానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, చేనేత వృత్తిలో ఉన్న 71,783 కుటుంబాలకు నెలకు 24 వేల రూపాయల వంతున ఐదేళ్లలో 969.77 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందజేసిందని గుర్తు చేశారు. మగ్గం నేయడం కష్టంతో కూడుకున్న పని కావున.. పెన్షన్ కానుక కింద నేత కార్మికుల వయో పరిమితిని 60 నుంచి 50 ఏళ్లకు తగ్గించి, నెలకు 3000 రూపాయల వంతున లక్ష మంది నేత కార్మికులకు 1432.82 కోట్ల రూపాయల సాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత, కమిషనర్ ఎం.ఎం.నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఒక బ్లఫ్ మాస్టర్


- అగ్నికి వాయువు తోడైనట్టు పవన్ మనతో చేయి కలిపారు
- త్వరలోనే టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల
- తాడేపల్లిగూడెం సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

తాడేపల్లిగూడెం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఒక సైకో ముఖ్యమంత్రి ఉన్నాడంటూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తాడేపల్లిగూడెం సభలో ధ్వజమెత్తారు. విపక్ష నేతలను తిరగనివ్వకుండా చేసేందుకు, మీడియాను కంట్రోల్ చేయడం కోసం జీవో నెం.1 తీసుకువచ్చాడని, మీటింగులను అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాడని విమర్శించారు. గత ఎన్నికల ముందు ముద్దులు పెట్టి, ఎన్నికల తర్వాత పిడిగుద్దులు గుద్దే పరిస్థితికి తీసుకువచ్చాడని అన్నారు. జగన్ ఒక బ్లఫ్ మాస్టర్ అని అభివర్ణించారు. బ్లఫ్ మాస్టర్ అంటే పదే పదే అబద్ధాలు చెప్పడం, తాను చేయని పనులను చేశానని చెప్పుకునేవాళ్లు అని వివరించారు. పూర్వం రోజుల్లో కనికట్టు కట్టేవాళ్లు ఉండేవాళ్లు... అలాంటివాడే ఈ జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు.



**కుప్పం ప్రజలెవరూ నీ మాటలు నమ్మరు జగన్ :** నిన్ననే కుప్పంలో చూశారు. నా నియోజకవర్గం గురించి పేపర్లో వచ్చింది. 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నాను. ముఖ్యమంత్రిగా చేశాను. కుప్పానికి నీళ్లు అంటూ నిన్న ఈ ముఖ్యమంత్రి నాటకాలు వేశాడు. నేరుగా కుప్పం వెళ్లాడు. ట్యాంకర్లలో నీళ్లు తీసుకెళ్లి కాలువల్లో వదిలాడు... గేట్లు కూడా పెట్టాడు. ఓ సినిమా సెట్టింగ్ ను తలపించేలా చేశాడు. నీళ్లు వదిలిపెట్టి వచ్చాడు... కానీ తెల్లవారితే నీళ్లు లేవు అక్కడ. కేవలం 23 గంటల్లో అంతా ముగిసింది. ఇదీ ఈ ముఖ్యమంత్రి విశ్వసనీయత. ఇవాళ తాడేపల్లిగూడెం నుంచి చెబుతున్నా. కుప్పంలో నాకు లక్ష మెజారిటీ ఖాయం. నీ మాటలు కుప్పం ప్రజలెవరూ నమ్మరు. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు సీక్వెల్ ఉండదు. ఇక 40 రోజులే మిగిలుంది. వైసీపీ రౌడీలకు 40 రోజుల తర్వాత రియల్ సినిమా చూపిస్తామని ఈ సభ ద్వారా హెచ్చరిస్తున్నాం. టీడీపీ-జనసేన పొత్తు సూపర్ హిట్. నీ కుట్రలు, నీ కుతంత్రాలు అట్టర్ ఫ్లాప్.. విధ్వంసాలకు ఫుల్ స్టాప్. టీడీపీ-జనసేన కూటమి ఒక విన్నింగ్ టీమ్..వైసీపీ ఒక ఛీటింగ్ టీమ్. అగ్నికి వాయువు తోడైనట్టు పవన్ కల్యాణ్ మనతో చేయి కలిపారు. అగ్నికి వాయువు తోడైతే వైసీపీ బుగ్గి అయిపోతుందన్నారు.

**ప్రజల్లో ఉండే వాళ్లే మా అభ్యర్థులు :** ఎన్నికల నేపథ్యంలో ఒక బాధ్యతగా అభ్యర్థుల ఎంపిక చేస్తున్నాం. 1.30 కోట్ల మంది నుంచి అభిప్రాయ సేకరణ చేసి, ప్రజల్లో ఉండే వాళ్లనే గుర్తించి అభ్యర్థులుగా ప్రకటిస్తున్నాం. మా అభ్యర్థులను చూశాక జగన్ లో భయం మొదలైంది. మళ్లీ అభ్యర్థులను మార్చుతానంటున్నాడు. మన అభ్యర్థులు



విద్యావంతులు, పేరున్న వాళ్లు... జగన్ అభ్యర్థులు స్మగ్లర్లు, రౌడీలు. వైసీపీ అభ్యర్థులు మళ్లీ గెలిస్తే రాష్ట్రంలో ఎవరికీ రక్షణ ఉండదు. మాఫియా నేతలు కావాలా, ప్రజలకు సేవ చేసే మంచి వ్యక్తులు కావాలా? అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా బీసీ డిక్లరేషన్, ఎస్సీ డిక్లరేషన్ ఇస్తాం. ఎస్టీల కోసం ఆలోచిస్తాం, మహిళల కోసం ప్రకటన చేస్తాం, రైతుల కోసం ఆలోచిస్తాం, ఉద్యోగులకు కూడా న్యాయం చేస్తాం. త్వరలోనే టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు.

## వాలంటీర్ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శనీయం



తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజలతో మమేకమై సేవలందించే 'వాలంటీర్ వ్యవస్థ' ప్రపంచానికే ఆదర్శనీయమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. బుధ్వారం తణుకు మునిసిపల్ బాలగంగాధర తిలక్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 'వాలంటీర్లకు అభినందన' కార్యక్రమంలో మంత్రి ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు అభినంద్నను తెలిపారు. అనంత్రం ఈ కార్యక్రమం ద్వారా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు దుశ్శాలువా, మెడల్, ప్రశంసాపత్రం, నగదు బహుమతితో ఘనంగా మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటివద్దకు అందిస్తూ, ప్రజల జీవితాలలో ఒక భాగమైన వాలంటీర్ వ్యవస్థను ప్రపంచంలోనే మొదటి సారిగా మన రాష్ట్రంలో మన సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ఇటువంటి వ్యవస్థ ద్వారా వాలంటీర్లు సేవే పరమావధిగా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజలకు సేవలందిస్తున్న వాలంటీర్లు ప్రజల జీవనవిధానంలో ఒక భాగమయ్యారన్నారు. నవరత్నాల కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను పేదల సంక్షేమానికి అమలు చేస్తున్నదని, వాటిని అర్హులైన వారికి అందించేందుకు వాలంటీర్లు చేసిన సేవ మరువలేనిదని, సేవలలో వాలంటీర్లు కూడా మరో రత్నం లా మెరిసారన్నారు. కోవిడ్ సమయంలోను, ఫీవర్ సర్వే, గోదావరి వరదల సమయంలో వాలంటీర్లు ప్రజలకు చేసిన సేవలు నిరుపమానవైనవని మంత్రి కొనియాడారు. వాలంటీరుగా కాక ఆయా కుటుంబాల సభ్యులుగా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. గౌరవ వేతనానికి పనిచేయడానికి వచ్చిన వారుకూడా ప్రజలకు సేవలందించే సమయంలో వారి కళ్ళలో ఆనందాన్ని చూసి ప్రజలకు సేవచేయడంలో ఇంత ఆనందం ఉందా అని చాలా మంది వాలంటీర్లు వృత్తిపరమైన సంతృప్తి అనుభూతిని చెందుతున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకుంటూ ప్రజలకు సేవలు అందించే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం తమకు కల్పించిందని తాము భావిస్తున్నామని చెప్పారు.

# జగన్ బతుకు నాకు తెలుసు

- ఐదుగురు రెడ్ల కోసం 5 కోట్ల ప్రజలకు తిప్పలు
- చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం
- మన విజయానికి స్ఫూర్తి జెండా
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

తాడేపల్లిగూడెం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వర్గాలను జగన్ మోసం చేశారని, సిద్ధం అంటున్న ఆయనకు యుద్ధం ఇద్దామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెంలో నిర్వహించిన టీడీపీ - జనసేన ఉమ్మడి సభలో పవన్ మాట్లాడారు. పర్వతం ఎవరికీ వంగి సలాం చేయదు. గొంతు ఎత్తితే ఒక దేశవు జెండాకు ఉన్నంత పొగరు ఉంటుంది. మన విజయానికి స్ఫూర్తి జెండా.. అందుకే జెండా పేరుతో సభను ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ రోడ్లపై వెళ్లాలంటే రోజులు గడిచిపోయే పరిస్థితి. ఐదుగురు రెడ్ల కోసం 5 కోట్ల ప్రజలు తిప్పలు పడుతున్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో అయినా ఈ ఐదుగురే పంచాయితీ చేస్తున్నారు. మిగతా ఏ నాయకులకు ఎలాంటి హక్కులు లేవు. సభా వేదికగా చెబుతున్నా. వైసీపీ గూండాలు తెలుగు-జనసేన నాయకులను, శ్రేణుల్ని ఇబ్బంది పెడితే మక్కెలు విరగొడతామన్నారు.

చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం : తాను ఒక్కడినే అంటున్న జగన్ మా ఒక్క ఎమ్మెల్యేను లాక్కున్నారు. జూబ్లీహిల్స్ ఫాంహౌస్‌లో ఇల్లు కట్టుకున్నప్పట్నుంచి జగన్ బతుకు నాకు తెలుసు. జగన్ ఇప్పటి వరకు పవన్ తాలూకా శాంతినే చూశావు. 4 దశాబ్దాల రాజకీయ ఉద్ధండుడిని జైలులో పెడితే బాధ వేసింది. అందుకోసమే కూటమిని నేనే ప్రతిపాదించా. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం. నా నిర్ణయాలు పార్టీ, వ్యక్తి పరంగా ఉండవు, రాష్ట్ర లబ్ధికోసమే ఉంటాయి. టీడీపీ-జనసేన సహకరించుకుంటూనే ప్రజల భవిష్యత్తు బాగుంటుంది. కోట్లు సంపాదించే స్కిల్స్ ఉన్నా అన్నీ కాదనుకొని




వచ్చా.. సినిమాల్లో వచ్చే డబ్బును ఇంట్లో బియ్యం కొనకుండా హెలికాప్టర్లకు వెచ్చిస్తున్నానని పవన్ అన్నారు.

## టీడీపీ-జనసేన సభ
## రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుంది



తాడేపల్లిగూడెంలో టీడీపీ-జనసేన పార్టీలు ఉమ్మడిగా నిర్వహించిన జెండా సభలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రసంగించారు. టీడీపీ-జనసేన సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. సిద్ధమా అని రోడ్డెక్కిన వ్యక్తిని యుద్ధం చేసి ఓడించేందుకు ఈ సభ తొలి అడుగు అని సమరశంఖం పూరించారు. అన్ని వర్గాల వారు టీడీపీ-జనసేన పొత్తును కోరుకున్నారని వివరించారు. కార్మికుడి నుంచి పారిశ్రామికవేత్త వరకు కోరుకున్న పొత్తు ఇది. జగన్ పాలనలో మోసపోయిన రైతులు, మహిళలు కోరుకున్న పొత్తు ఇది. రెండు పార్టీలు కలిసి పనిచేస్తే 160 స్థానాల్లో టీడీపీ-జనసేన కూటమి ఘనవిజయం సాధించడం ఖాయమని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

**సిద్ధం అంటున్న జగన్ కు యుద్ధం అంటే ఏంటో చూపించాలి**

తాడేపల్లిగూడెం జెండా సభకు టీడీపీ, జనసేనే నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సభలో టీడీపీ నేత కొల్లు రవీంద్ర ప్రసంగిస్తూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన జెండా ఎగరాలని అభిలషించారు. సిద్ధం అంటున్న జగన్ కు యుద్ధం అంటే ఏమిటో చూపాలని పిలుపునిచ్చారు. జగన్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, మళ్లీ ఇప్పుడు మాయమాటలు చెప్పి మోసం చేసేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని కొల్లు రవీంద్ర విమర్శించారు. టీడీపీ-జనసేన శ్రేణుల్లో చిచ్చుపెట్టేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని టీడీపీ-జనసేన కలయికను స్వాగతించి రాష్ట్రాన్ని కాపాడాలన్నారు.

**జగన్ వన్నీ రైతు వ్యతిరేక విధానాలే : టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు**

జగన్ రైతు వ్యతిరేక విధానాలతో పాలిస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని రైతాంగం వ్యవసాయం చేయలేమనే దుస్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ విధానాలతో రైతులు పంట విరామం చేపట్టే పరిస్థితి నెలకొందని వివరించారు. పెట్టుబడి రాయితీ ఎత్తేశారని, యాంత్రీకరణకు కోతపెట్టారని నిమ్మల పేర్కొన్నారు. దేశంలోనే రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానంలో ఉందని అన్నారు. ఈసారి టీడీపీ - జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని, జగన్ ప్రభుత్వం చేసిన దోపిడీని వెనక్కి కక్కిస్తామని స్పష్టం చేశారు.

# జగన్ పాలనలో గిరిజన సంక్షేమ పథకాలు రద్దు

- గిరిజనుల భవితవ్యం చంద్రబాబు గెలుపుతో సాధ్యం
- చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి
- గిరిజన ప్రాంతాల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం
- గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు పనిచేశారు
- గిరిజన మహిళల ముఖాముఖిలో నారా భువనేశ్వరి

పాడేరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : గిరిజన ప్రాంతాల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయమని, గిరిజన ప్రాంతాలపై చంద్రబాబుకు ఎనలేని ప్రేమాభిమానాలు ఉన్నాయని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి పాడేరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా పాడేరులోని గిరిజన మహిళలతో భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

***గిరిజనులకు చంద్రబాబు పథకాలు తెస్తే జగన్ రద్దు చేశారు :*** గిరిజనులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలనే దూర దృష్టితో చంద్రబాబు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారు. గిరిజనులు విదేశాల్లో చదువుకోవాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని అమలు చేశారు. గిరిజన గర్భిణీలు, బాలింతలకు గిరి గోరుముద్ద, చిన్నారులకు బాలామృతం పథకాలు అమలు చేశారు. పుట్టిన బిడ్డల కోసం ఎన్టీఆర్ బేబీకిట్ పథకాన్ని అమలు చేశారు. ప్రసవించిన అనంతరం తల్లిబిడ్డను ఇంటికి సురక్షితంగా చేర్చేందుకు తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ పథకాన్ని అమలు చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఫీడర్ అంబులెన్సులు పెట్టి వైద్యసదుపాయాలు అందుబాటులోకి తెచ్చారు. గిరిజన బిడ్డల కోసం బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారు. ఇలాంటి మంచి మంచి పథకాలను జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక రద్దు చేసి గిరిజనులకు సంక్షేమాన్ని దూరం చేశారు. వైసీపీ ప్రభుత్వం పని రద్దు చేయడం, కూలదోయడమేనన్నారు.

***అరకును ప్రమోట్ చేసిన వ్యక్తి చంద్రబాబు :*** అరకు ప్రాంతం విశిష్టతను ఈ దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పేందుకు చంద్రబాబు ఎంత కష్టపడ్డారో అరకు ప్రాంతం ప్రజలందరికీ తెలుసు. చంద్రబాబు గిరిజన ప్రాంతాలకు చేసిన అభివృద్ధిపై నాకు దాదాపు పావుగంట పాటు వివరించారు. తెలుగుదేశం పాలనలో అభివృద్ధిలో దూసుకుపోయిన గిరిజన ప్రాంతాలు నేడు సరైన రోడ్లు కూడా లేని దుస్థితికి వచ్చాయంటే దానికి కారణం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. అరకు అంటే ఎవరికైనా గుర్తుకొచ్చేది అరకు కాఫీ. అరకు కాఫీ అభివృద్ధికి చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహం గతంలో ఎవరూ ఇవ్వలేదు. వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. అరకు ప్రాంతంలో పండే పంటలకు అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లో గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబుది. అరకు కాఫీకి యూకే, ప్యారీస్, ఇతర దేశాల్లో ప్రమోట్ చేసి అంతర్జాతీయంగా అరకు కాఫీకి ఖ్యాతిని సంపాదించిన వ్యక్తి చంద్రబాబు. కుటుంబాన్ని, సన్నిహితులను ప్రక్కనపెట్టి రాష్ట్రం కోసం, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం చంద్రబాబు కష్టపడి పనిచేశారు. గిరిజనులు కూడా చంద్రబాబుపై ఎనలేని ప్రేమాభిమానాలు చాటుకున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో గిరిజన ప్రాంతాలన్నీ తల్లడిల్లాయి. శాంతియుత ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేసి మాకు అండగా నిలిచారు. వైసీపీ ప్రభుత్వం శాంతియుత నిరసనలు చేసిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపింది...మహిళలను స్టేషన్లకు తీసుకెళ్లి అర్ధరాత్రి వరకు స్టేషన్లలోనే నిర్బంధించి కర్కశంగా వ్యవహరించారన్నారు.

***గంజాయి, లిక్కర్, శాండ్ మాఫియాలో ఏపీ నంబర్ వన్ :*** చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు తీసుకురావడంలో నంబర్ వన్ గా ఉండేది. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏపీని గంజాయి, డ్రగ్స్, కల్తీ లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా, మహిళలపై అఘాయిత్యాలు, రైతుల ఆత్మహత్యల్లో నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రజలకు తాత్కాలిక పథకాలను ఇచ్చి,



దీర్ఘకాలిక ప్రయోజనాలను దూరం చేస్తున్న మోసకారి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నిస్తున్నారనే కోపంతో చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు పెట్టి అక్రమంగా 53రోజులు జైల్లో నిర్బంధించారు. చంద్రబాబును అరెస్టు చేసి మా కుటుంబాన్ని, చంద్రబాబును రోడ్డుమీదకు రాకుండా చేయాలని జగన్ ప్రభుత్వం కుట్ర చేసింది. చంద్రబాబు, మేము ఎక్కడా అధైర్యపడలేదు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మనస్తాపంతో మరణించిన కార్యకర్తల గురించి చంద్రబాబు జైల్లో ఉండి ఆలోచించారు తప్ప అప్పుడు కూడా మా కుటుంబం గురించి ఆలోచించలేదు. చనిపోయిన కార్యకర్తల ఇళ్లకు వెళ్లి, పరామర్శించి వారికి పార్టీ అండగా నిలబడుతుందనే ధైర్యాన్ని నింపాలని చంద్రబాబు తాను కష్టంలో ఉన్న సమయంలో నాతో చెప్పారు. పార్టీ అంటే, కార్యకర్తలంటే చంద్రబాబుకు అంత ప్రాణం. ఆయన బలం కార్యకర్తలు, మహిళలు. చంద్రబాబును మరిన్ని కేసుల్లో ఇరికించి ప్రజలకు దూరం చేయాలని వైసీపీ ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నింది కానీ. వాళ్ల వల్ల కాలేదన్నారు. లీడర్ అంటే చంద్రబాబా? జగనా?: ప్రజల కోసం ఏ కష్టమొచ్చినా నిలబడి, పోరాడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేవాడే నిజమైన లీడర్. ఏ తప్పూ చేయకుండా, కుటుంబాన్ని సైతం ప్రక్కనపెట్టి ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి చంద్రబాబు.

## సుదీర్ఘ కాలం ఆర్టీసీకి సేవలు

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజినీరింగ్) పి. కృష్ణమోహన్ ఈ నెల 29 న పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎం. డి సిహెచ్. ద్వారకా తిరుమల రావు బుధవారం ఆర్టీసీ హౌస్ లో జరిగిన అన్ని జిల్లాల ప్రజా రవాణా అధికారుల సమీక్షా సమావేశంలో ఆయనను కుటుంబ సమేతంగా, ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేశారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తన విధులు ఎంతో నిబద్ధతతో నిర్వహించారని, కొత్త బస్సుల కొనుగోలు విషయంలోనూ, పాత బస్సులను కొత్త బస్సులుగా రీక్రియేషన్ ప్రక్రియలోనూ తనవంతు సూచనలు, సలహాలు ఇచ్చారని. కొనియాడారు.

# ద్వారకా తిరుమల క్షేత్రంలో రూ. 16.70 కోట్లతో అభివృద్ధి పనులు

ద్వారకా తిరుమల, సూర్య బ్యూరో ప్రతినిధి : శ్రీవారి శోభను మరింత పెంచేలా క్షేత్రంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ వెల్లడించారు. కొండపైన రూ.16.70 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను బుధవారం నిర్వహించారు. అందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి కొట్టు, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితలు ధర్మ అప్పారాయ నిలయంపై రూ. 10 కోట్ల వ్యయంతో రెండవ అంతస్తులో సూట్ రూముల నిర్మాణానికి, అలాగే పార్కింగ్ ప్రాంతంలో రూ. 6.30 కోట్ల వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి వారు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా స్వామివారి నిత్య కల్యాణ మండపం పక్కన ఒక దాత రూ. 40 లక్షలతో నిర్మించిన సహస్ర దీపాలంకరణ సేవ మండపాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆలయ ఈఓ వేండ్ర త్రినాధరావు, ఈఈ డీవీ భాస్కర్లు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లానను చూపించి, మంత్రులకు వాటిని వివరించారు. దర్శనానంతరం మంత్రి కొట్టు, హోం శాఖ మంత్రి వనితతో కలిసి మీడియాతో మాట్లాడారు. ద్వారకాతిరుమల క్షేత్రంలో గతంలో క్యూ కాంప్లెక్స్, అనివేటి మండపం, పార్కింగ్ ప్రాంత విస్తరణ పనులకు శంకుస్థాపనలు, అలాగే పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను నిర్వహించామన్నారు. తాజాగా ధర్మ అప్పారాయ నిలయంపై రెండవ అంతస్తులో సూట్ రూముల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కాటేజీలు తీసుకోలేని వారికి, సాధారణ గదులకన్నా మెరుగైనవి. కావాలనుకునే భక్తులకు ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సూట్ రూముల నిర్మాణానికి దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు. పార్కింగ్ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మించడం వల్ల వర్షాలకు కొండ ప్రాంతం కుంగిపోకుండా ఉంటుందన్నారు. సహస్ర దీపాలంకరణ సేవ మండప నిర్మాణం పూర్తవడంతో త్వరలో స్వామివారికి ఈ సేవ ప్రారంభం అవుతుందన్నారు. మాస్టర్ ప్లాన్కు అనుగుణంగా తిరుమల తిరుపతి తరహాలో ఇక్కడ ఆలయం చుట్టూ మాడవీదులు నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు. ఆ మాడవీదుల్లో ఎటువెళ్లినా భక్తులకు ప్రసాదాలు అందేలా కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో అగ్రిమెంట్ల ప్రక్రియను పూర్తవుతుందని, ఆ తర్వాత మాడవీదుల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. అనంతరం మంత్రి వనిత మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలు పుష్కలంగా అంది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అందుకు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని ఆ స్వామివారిని కోరుకున్నట్టు చెప్పారు.







# భారతావనికి మరో కలికి తురాయి

# గగన్‌యాన్

## మానవ సహిత అంతరిక్ష యాత్ర దిశగా ఇస్రో అడుగులు

## రోదసి మీదకు లంఘించబోతున్న నలుగురు వ్యోమగాములు

***అంతరిక్ష రంగం లో ప్రపంచ దేశాల సరసన భారత్ సగర్వంగా తలెత్తుకుని నిలబడుతున్న విషయం తెలిసిందే. అనేక ప్రయోగాల్లో భారత్.. అమెరికా , చైనా సహా పలు దేశాలకు దీటుగా దూసుకుపోతోంది. చంద్రయాన్ .. వంటి కీలక ప్రయోగాలతో ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. అయితే.. మానవులను అంతరిక్షంలోకి పంపించడం అనేది మాత్రం ఇప్పటి వరకు భారత్‌కు సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో గత మూడేళ్లుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆ దిశగా దృష్టి పెట్టింది. ఈ క్రమంలో మిషన్ గగన్‌యాన్ ను ప్రకటించింది. దేశం సగర్వంగా భావిస్తున్న గగన్‌యాన్ ప్రయోగం ద్వారా.. అంతరిక్షంలోకి వెళ్లే.. వ్యోమగాములను ఇప్పటికే ఎంపిక చేశారు. కేరళలో పర్యటిస్తున్న ప్రధాని మోడీ.. తిరువనంతపురం లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని వారిని పరిచయం చేస్తూ.. స్టాండింగ్ ఒవేషన్‌తో సత్కరించారు. మరిన్ని వివరాలలోకి వెళితే...***



ప్రపంచ చరిత్రలో భారత అంతరిక్ష సంస్థ( ఇస్రో)కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇప్పటికే చంద్రయాన్, మంగళయాన్, ఆదిత్య వంటి ప్రతిష్టాత్మక ప్రయోగాలతో భారత్ ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా బాగా పెరిగింది. చంద్రమండలం, అంగారడుకు, సూర్యుడు వంటి వాటిపై వివిధ ప్రయోగాలు చేసి.. అగ్రరాజ్యాల సరసన భారత్ చేరింది. అయితే ఇస్రోకి ఇప్పటి వరకూ ఒకటి కలగానే మిగిలి పోయింది. ఆ కలను కూడా సాకారం చేసేందుకు భారత్ సిద్ధమైమంది. ఈ క్రమంలోనే ప్రతిష్టాత్మకంగా గగన్ యాన్ అనే తొలి మానవసహిత ప్రయోగానికి భారత్ సిద్ధమైంది

### ఇదే అత్యంత ఖరీదైనదని




భూ కక్ష్యలోకి ముగ్గురు సభ్యుల వ్యోమగామి బృందాన్ని పంపేందుకు గగన్‌యాన్ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఇస్రో చేపట్టిన అంతరిక్ష కార్యక్రమాల్లో ఇదే అత్యంత ఖరీదైనదని చెప్పాలి. ఇప్పటిదాకా సొంత రాకెట్లతో సొంత వ్యోమనౌకల్లో సొంత పౌరులను అంతరిక్షంలోకి పంపిన దేశాలు మూడే మూడు. అవి రష్యా, అమెరికా, చైనా. అగ్రరాజ్యాలు అంతరిక్షపోటీలో ముందుండటం సహజమే. అయితే చైనా ఇటీవలే, అంటే 2023లో మాత్రమే ఆ ఘనత సాధించింది. ఇప్పుడు భారత్ ఆ మూడు దేశాల సరసన నాలుగో దేశంగా చరిత్ర సృష్టించబోతున్నది.

కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్, రాజా చారి అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా వ్యోమనౌకల్లో అమెరికా పౌరులుగా అంతరిక్షయాత్రలు జరిపారు. చారి తెలుగువాడు కావడం గమనార్హం. మరో తెలుగు వ్యోమగామి శిరీష బండ్ల భూకక్ష్య దిగువ వరకు వర్జిన్ అనే ప్రైవేటు సంస్థ తరపున (సబ్ ఆర్బిటల్) అంతరిక్షయాత్ర జరిపింది. ఇప్పుడు భారత వ్యోమనౌకలో, ఇస్రో ఆధ్వర్యంలో యాత్రకు నలుగురు శిక్షణ పొందుతుండటం మన దేశానికి గర్వకారణం.అయితే ప్రధాని మోదీ ప్రకటించిన నలుగురిలో ఒక్క మహిళ కూడా లేకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నది. భారతీయ పతాకచ్ఛాయలో చేపడుతున్న తొలి వ్యోమయాత్రలో ఒక్క మహిళా లేకపోవడమేమిటని ముక్కు మీద వేలేసుకుంటున్నారు. మన అంతరిక్ష కార్యక్రమ




విజయంలో అగ్రగామి పాత్ర పోషిస్తున్నది మహిళలే అన్న విషయం మరచిపోరాదు. అయితే అంతరిక్ష యాత్రికులు వైమానిక దళ టెస్ట్ పైలట్లు అయి ఉండాలన్న నిబంధన వారి ఎంపికకు అడ్డువస్తున్నదని అంటున్నారు. ఈ అడ్డంకి కూడా త్వరలో తొలగిపోవాలని ఆశిద్దాం. భారత్ మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ తిరుగులేని విజయం సాధించాలని ఆకాంక్షిద్దాం.

– సత్యగోపాల్, హైదరాబాద్


## మొట్టమొదటి భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ



ఇప్పటివరకు కేవలం ఐదుగురు భారతీయ పౌరులు లేదా భారత సంతతి వ్యక్తులు మాత్రమే అంతరిక్ష యాత్ర జరిపారు. అవన్నీ కూడా విదేశీ ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగినవే. 1984లో రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి దూసుకుపోయిన మొట్టమొదటి భారతీయ వ్యోమగామిగా రికార్డు సొంతం చేసుకున్నారు. ఆయన అప్పటి ప్రధాని ఇందిరా గాంధీతో అంతరిక్షం నుంచి జరిపిన టెలిఫోన్ సంభాషణ ప్రసిద్ధి పొందింది. భారత్ అంతరిక్షం నుంచి ఎలా కనిపిస్తున్నది అని ప్రధాని అడిగితే శర్మ 'సారే జహాసే అచ్ఛా హిందూస్థాన్ హమారా' అని సమాధానం ఇవ్వడం విశేషం.అయితే ఆయన ప్రయాణించిన సోయుజ్ సోవియెట్ యూనియన్ అంతరిక్ష సంస్థకు చెందినది. ఉభయదేశాల ఉమ్మడి యాత్రగా ప్రచారం జరిగినప్పటికీ అది పూర్తిగా సోవియట్ ప్రయోగమేనని చెప్పాలి.



## గగన్ యాన్‌కి ఎంపికైంది వీరే



### ప్రశాంత్ నాయర్

1976లా కేరళలో జన్మించిన ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థి. మొత్తం టీంలో ఇతనే పెద్ద వయస్కుడు. ఖడ్గ సత్కార గ్రహీత. 1998లో ఐఏఎఫ్ యుద్ధ విమానాల విభాగంలో రిక్రూట్ అయ్యారు. ఎస్‌యూ-30 ఎంకేఐ, మిగ్-21, మిగ్-29, హాక్, డార్నియర్, ఏఎన్-32లను నడిపిన అనుభవంతోపాటు.. దాదాపు 3వేల గంటలు నడిపిన అనుభవజు డు.

### అజిత్ కృష్ణన్

1982లో చెన్నైలో జిన్మించిన ఇతను.. నేషనల్ డిఫెన్స్ అకాడమీ విద్యా ర్థి. రాష్ట్రపతి బంగారు పతకంతో సహా వైమానిక అకాడమీలో ఖడ్గ సత్కార గ్రహీత. 2003 లో ఐఏఎఫ్ యుద్ధ విమానాల విభాగంలో రిక్రూట్ అయ్యారు. 2900 గంటల అనుభవంతో పాటు..ఎస్‌యూ-30 ఎంకేఐ, మిగ్-21, మిగ్-29, హాక్, డార్నియర్, ఏఎన్-32లను నడపగలరు.






### అంగద్ ప్రతాప్

1982లో ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో పుట్టారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థి. 2004లో ఐఏఎఫ్ యుద్ధ విమానాల విభాగంలో రిక్రూట్ అయ్యారు. 2000 గంటల అనుభవంతో పాటు.. ఎస్‌యూ-30 ఎంకేఐ, మిగ్-21, మిగ్-29, హాక్, డార్నియర్, జాగౌర్, ఏఎన్-32లను నడుపుతారు.

### సుభాంశు శుక్లా

ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవులో 1985లో పుట్టారు. మొత్తం నలుగురిలో ఇతనే చిన్న వయస్కుడు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ స్టూడెంట్. 2006లో ఐఏఎఫ్ యుద్ధ విమానాల విభాగంలో రిక్రూట్ అయిన ఆయన.. ఇప్పటివరకు 2000 గంటలు వివిధ ఎయిర్ క్రాఫ్ట్ ను నడిపిన అనుభవం ఉంది. ఎస్‌యూ-30 ఎంకేఐ, మిగ్-21, మిగ్-29, హాక్, డార్నియర్, జాగౌర్, ఏఎన్-32లను నడుపుతారు.



## ధ్రువ్ మరో ధోనీ కావాలంటే..అతన్ని దాటాలి : కుంబ్లే



గత కొన్నిరోజులుగా టీమిండియా యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ వార్తల్లో హైలైట్గా నిలుస్తున్నాడు. ఇంగ్లండ్తో రాంచీ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో ధ్రువ్ హీరో ఇన్నింగ్స్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్లో కష్టాల్లో ఉన్న జట్టును ఒంటిచేత్తో ఆదుకున్నాడు. ఛేదనలోనూ గిల్తో కలిసి టీమిండియాను విజయతీరాలకు చేర్చాడు. ఈ నేపథ్యంలో అతడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ధ్రువ్ మరో ధోనీ అవుతాడని మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సురేశ్ రైనా కొనియాడారు. అయితే ధ్రువ్కు ధోనీ కావాడానికి అన్ని అర్హతలు ఉన్నాయని, కానీ రిషభ్ పంత్ తిరిగొస్తున్నాడనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. పంత్ రాకతో పరిస్థితులు మారిపోయే అవకాశాలు ఉంటాయని కుంబ్లే అభిప్రాయ పడ్డాడు. రోడ్డు ప్రమాదానికి గురైన పంత్ ఆటకు ఏడాదికిపైగా దూరమైన విషయం తెలిసిందే. ఐపీఎల్తో పంత్ రీఎంట్రి ఇవ్వనున్నాడు. "అక్కడ రిషభ్ పంత్ ఉన్నాడు. అతడు ఎప్పుడు తిరిగొస్తాడో మనకు తెలియదు. రీఎంట్రితో పంత్ లాభాన్ని పొందుతాడు. కానీ ధోనీ తన కెరీర్లో అందుకున్న ఘనతలు సాధించడానికి ధ్రువ్కు అన్నీ అర్హతలు ఉన్నాయి. డిఫెన్స్తో పాటు ఎటాకింగ్ గేమ్లోనూ ధ్రువ్ తన టెక్నిక్, టెంపరమెంట్ను చూపించాడు. రాంచీ టెస్టు తొలి ఇన్నింగ్స్లో అతడి ఆటతో భరోసా ఇచ్చాడు. టెయి లెండర్ల తో కలిసి పరుగులు సాధించాడు. భారీ సిక్సర్లు బాదాడు""వికెట్ కీపింగ్లో నూ అసాధారణ ప్రదర్శన చేస్తున్నాడు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలింగ్లో గొప్పగా గ్లవ్స్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. స్పిన్లోనూ కొన్ని అద్భుతమైన క్యాచ్లను అందుకున్నాడు. అతడు రెండు టెస్టులు మాత్రమే ఆడాడు. భవిష్యత్లో మరింత మెరుగవుతాడు. ఫస్ట్ క్లాస్ గేమ్స్లో అనుభవం తక్కువ ఉన్న అతడిని తుదిజట్టులోకి ఎంపిక చేయడం గొప్ప నిర్ణయమే. అతడిని నమ్మి అవకాశాన్ని ఇచ్చారు. ఆ తర్వాత అతడు అదరగొట్టాడు. మరోవైపు ఈ విషయాలు కేఎస్ భరత్కు ఇబ్బంది పెడతాయి" అని అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు.

# ఇక్కడ 'బజ్ బాల్' పనిచేయదు

● టీమిండియా మాజీల వ్యాఖ్యలు ● భారత్లో పర్యటిస్తున్న ఇంగ్లండ్ జట్టు ● టెస్టు సిరీస్ను టీమిండియాకు కోల్పోయిన వైనం ● తుస్సుమంటున్న బజ్ బాల్ క్రికెట్ ● సొంతగడ్డపై భారత్ను ఢీకొట్టడం ఏమంత సులువు కాదన్న అనిల్ కుంబ్లే ● ఈ సిరీస్లో బజ్ బాల్ కనిపించలేదన్న ఆకాశ్ చోప్రా



బెన్ స్టోక్స్ కెప్టెన్ గా, బ్రెండన్ మెకల్లమ్ కోచ్ గా వచ్చాక ఇంగ్లండ్ టెస్టు జట్టు స్వరూపమే మారిపోయింది. టెస్టుల్లోనూ దూకుడైన బ్యాటింగ్తో బజ్ బాల్ క్రికెట్కు నాంది పలికింది. వరుసగా సిరీస్ లు గెలుస్తూ టెస్టుల్లో భీకర జట్టుగా ఎదిగింది. కానీ, అదంతా హైదరాబాద్ టెస్టు వరకే పరిమితం. టీమిండియాతో ఐదు టెస్టుల సిరీస్ లో తొలి టెస్టు హైదరాబాద్ లో జరగ్గా... ఆ మ్యాచ్ ను ఇంగ్లండ్ గెలవడంతో అందరూ ఔరా అనుకున్నారు. బజ్ బాల్ క్రికెట్ భలే ఫలితాలను ఇస్తోందే అనుకున్నారు. కానీ, రెండో టెస్టు నుంచి కథ తారుమారు అయింది. తొలి టెస్టు ఓడిన రోహిత్ సేన వరుసగా మూడు టెస్టుల్లో నెగ్గి సిరీస్ కైవసం చేసుకుంది. ఇక ఈ సిరీస్ లో ఇంగ్లండ్ చేయడానికి ఏమీ లేదు. మార్చి 7 నుంచి ధర్మశాలలో చివరిదైన ఐదో టెస్టు జరగనుండగా, ఇప్పటికే సిరీస్ ఫలితం తేలిన నేపథ్యంలో ఆ మ్యాచ్ నామమాత్రంగా మారింది. అందులో గెలిస్తే ఇంగ్లండ్ కు పరువు దక్కే అవకాశాలున్నా, టీమిండియా ఊపు చూస్తే ఆ మ్యాచ్ ను కూడా వదిలేలా లేదు. ఈ నేపథ్యంలో, టీమిండియా మాజీ క్రికెటర్లు అనిల్ కుంబ్లే, ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లండ్ ఆడేది బజ్ బాల్ క్రికెట్ కావొచ్చు, ఇంకేదైనా కావొచ్చు... కానీ ఇది భారత్. ఇక్కడ టీమిండియాపై ఆధిపత్యం చెలాయించడం ఏమంత సులభం కాదు. పదేళ్లుగా టీమిండియా సొంతగడ్డపై ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. ఈ సిరీస్ లో ఇంగ్లండ్ బౌలింగ్ దాడుల్లో పస లేదు. అలాంటి పేలవ బౌలింగ్ దాడులతో టీమిండియాను సవాల్ చేయలేరు. దూకుడుగా బ్యాటింగ్ చేయాలని చెప్పడం సులభమే... కానీ భారత్ లో ఇతర జట్లు అలా ఆడడం కష్టం అని అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డాడు. అందరూ బజ్ బాల్ అంటున్నారు... కానీ అది ఈ సిరీస్ లో కనిపించలేదు. తొలి టెస్టులో 190 పరుగులు వెనుకబడి ఉన్నప్పటికీ ధాటిగా ఆడి ఆధిక్యంలోకి వచ్చి, చివరికి ఆ మ్యాచ్ ను గెలిచి... ఇదే బజ్ బాల్ అన్నారు... అంతవరకు బాగానే ఉంది. కానీ అది అన్నివేళలా పనికిరాదని ఆ తర్వాత టెస్టుల్లో నిరూపితమైంది. మిగతా మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ కు ఓటమి తప్పలేదు. స్టార్ ఆటగాడు జో రూట్ ను తన స్వాభావిక ఆట ఆడుకోనివ్వాలి. రూట్ పైనా బజ్ బాల్ రుద్దడం అతడి ఆటను దెబ్బతీసింది. డిఫెన్స్ ఆడుతూనే స్కోరుబోర్డును ముందుకు నడిపించడం రూట్ శైలి. అతడిని అతడి శైలికే వదిలేయాలి. బ్యాటింగ్ కు అనుకూలించే పిచ్ లపై బెయిర్ స్టో, బెన్ స్టోక్స్ ఏమీ చేయలేకపోయారు. ఇంగ్లండ్ తన దూకుడైన ఆటతీరుతో అభిమానులను అలరిస్తుందేమో కానీ, ఫలితాలు రాబట్టడంలో మాత్రం విఫలమవుతోంది అని ఆకాశ్ చోప్రా వివరించాడు.

### ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్లో రోహిత్ శర్మను

## అధిగమించిన యశస్వి జైస్వాల్



ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో యువ బ్యాట్స్ మెన్ యశస్వి జైస్వాల్ చెలరేగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఐసీసీ ప్రకటించిన టెస్ట్ బ్యాట్స్ మెన్ ర్యాంకింగ్స్ లో జైస్వాల్ 12వ స్థానానికి చేరుకున్నాడు. 12వ ర్యాంక్ లో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ ఒక స్థానం దిగజారి 13వ స్థానానికి పడిపోయాడు. ఇంగ్లాండ్ తో జరుగుతున్న ప్రస్తుత టెస్ట్ సిరీస్ 8 ఇన్నింగ్స్ లలో 93.57 సగటుతో జైస్వాల్ 655 పరుగులు చేశాడు. రెండు డబుల్ సెంచరీలు కూడా సాధించాడు. ఇంగ్లాండ్ బ్యాట్స్ మెన్ జో రూట్ మరో రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో కేన్ విలియమ్స్, స్టీవ్ స్మిత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ సిరీస్ కు దూరంగా ఉండటం విరాట్ కోహ్లీ ర్యాంకింగ్స్ పై ప్రభావం చూపింది. కోహ్లీ ప్రస్తుతం తొమ్మిదో స్థానంలో ఉన్నాడు.

### రంజీ ట్రోఫీ సెమీఫైనల్లో

## ముంబై జట్టుకు శ్రేయస్ ఎంపిక



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)పై ఆసక్తితో దేశవాళీ మ్యాచ్ ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని బీసీసీఐ భావిస్తోంది. జాతీయ జట్టులో లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని గతంలోనే సూచించింది. అయినప్పటికీ పలువురు సీనియర్ ఆటగాళ్లు వివిధ కారణాలు చూపిస్తూ మ్యాచ్ లు ఆడట్లేదు. ఈ సూచనను శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్లు విస్మరించారు. వారిద్దరిని కాంట్రాక్ట్ ఆటగాళ్ల జాబితా నుంచి బోర్డు తప్పించనుందని వార్తలొచ్చాయి. దీంతోపాటు కచ్చితంగా దేశవాళీ మ్యాచ్ లు ఆడేలా నిబంధన తీసుకురావడంతో పాటు ఫస్ట్క్లాస్ క్రికెట్ ఆడినవారికి నగదు ప్రోత్సాహకం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ హెచ్చరికతో ఆటగాళ్లు దారికి వస్తున్నారు. వెన్ను గాయం కారణంగా రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కు దూరమైన శ్రేయస్ అయ్యర్ తాజాగా సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడనున్నారు. శ్రేయస్ ను ముంబై జట్టుకు ఎంపిక చేశారు.వెన్ను గాయం, ఫామ్తో తంటాలు పడుతున్న శ్రేయస్ను ఇంగ్లాండ్తో చివరి మూడు టెస్టులకు సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ నుంచి ఇదే కారణంతో తప్పుకున్నాడు. అయితే శ్రేయస్ ఫిట్గా ఉన్నాడని జాతీయ క్రికెట్ అకాడమీ డాక్టర్ నితిన్ పటేల్ లేఖ రాయడం దుమారం రేపింది. కాగా, గతేడాది దక్షిణాఫ్రికా టూర్ మధ్యలోనే తిరిగొచ్చిన కిషన్ కూడా దేశవాళీ మ్యాచ్ లో ఆడుతున్నాడు. డీవై పాటిల్ టీ20 మ్యాచ్లో ఆర్బీఐ తరఫున బరిలో దిగిన కిషన్.. 12 బంతుల్లో 19 పరుగులు చేశాడు.

### కాస్త టైమ్ ఇవ్వండి..

## అతడికి వీరాభిమానిని



ఐపీఎల్ ప్రారంభంకాక ముందే లీగ్ సెగ మొదలైంది. ఆటగాళ్లు, జట్ల గురించి క్రికెట్ విశ్లేషకులు చర్చలు మొదలుపెట్టారు. మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ సీజన్తో కొంతమంది స్టార్ ప్లేయర్లు రీఎంట్రి ఇవ్వనున్నారు. ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, ఇషాన్ కిషన్ వంటి ప్లేయర్లు ఆటకు దూరమై చాలా కాలం అవుతుంది. ఐపీఎల్తోనే వాళ్ల పునరాగమనం ఉంటుంది. ఐపీఎల్ మాత్రమే ఆడే ధోనీని మినహాయిస్తే మిగిలిన వాళ్లంతా వివిధ కారణాలతో టీమిండియాకు దూరమయ్యారు.అయితే అందరి చూపు రిషభ్ పంత్ పైనే ఉంది. 2022 డిసెంబర్లో రోడ్డు ప్రమాదానికి గురైన పంత్ ఇప్పటివరకు పోటీ క్రికెట్ మళ్లీ ఆడలేదు. ఐపీఎల్-2024తోనే తిరిగి మొదలుపెట్టనున్నాడు. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో పంత్ ఫిట్నెస్, ఫామ్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ఈ నేపథ్యంలో పంత్ గురించి దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ మాట్లాడాడు. పూర్తి ఫిట్నెస్ సాధిస్తే పంత్కు ఢిల్లీ క్యాపిటల్స్ సారథి బాధ్యతలు అందివ్వాలని గవాస్కర్ సూచించాడు. అలాగే పంత్కు కుదురుకోవడానికి కాస్త సమయం ఇవ్వాలని, మునపటి పంత్ను ఆశించొద్దని పేర్కొన్నాడు. "పంత్ పూర్తి ఫిట్నెస్తో తిరిగొస్తే ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ బాధ్యతలు అతడికే ఇవ్వాలి. అదే జరగాలనుకుంటున్నా. ఫిట్నెస్ సాధించి తిరిగొస్తున్న పంత్కు ఇదే తొలి సీజన్. కాబట్టి హడావిడి చేయొద్దు. కుదురుకోవడానికి సమయం ఇవ్వాలి""బ్యాటింగ్, వికెట్ కీపింగ్లో మోకాలు ప్రధానపాత్ర వహిస్తోంది. పునరాగమం ప్రారంభంలో ఆ రెండింటిని పంత్ చేయకపోవచ్చు. అయితే మునపటి పంత్ను మనం చూడలేం . అతడికి నేను కూడా వీరాభిమానినే. నా దృష్టిలో అతడు ఆరోగ్యంగా ఉండటమే నా మొదటి ప్రాధాన్యత. అప్పుడే అతడు తిరిగొచ్చి, మనల్ని అలరించగలడు. ఇది పంత్కు కష్టతరమే. బ్యాటింగ్లో తన లయను అందుకోవడానికి పంత్కు కాస్త సమయం ఇవ్వాలి. మంచి విషయం ఏంటంటే.. పంత్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు" అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు.ప్రమాదంలో పంత్ మోకాలికి తీవ్రగాయాలైన విషయం తెలిసిందే. కాగా, మార్చి 23న ఢిల్లీ క్యాపిల్స్ తన తొలి మ్యాచ్ ఆడనుంది. మొహాలి వేదికగా పంజాబ్ కింగ్స్తో తలపడనుంది.

### మిస్టర్ తెలంగాణ బాడీబిల్డింగ్

## పురుషుల ఫిజిక్ ఛాంపియన్షిప్



మొదటిసారిగా, మహబూబ్నగర్లో అద్భుతమైన ఫిట్నెస్ కార్యక్రమం జరిగింది, ఇక్కడ మిస్టర్ తెలంగాణ మిస్టర్ మహబూబ్ నగర్ షఫీ సామీ బాడీబిల్డింగ్ పురుషుల ఫిజిక్ ఛాంపియన్షిప్ జరిగింది. పురుషుల ఫిజిక్ మరియు బాడీ బిల్డింగ్ విభాగాల్లో ముంబై, ఢిల్లీ మరియు కర్ణాటక వంటి వివిధ రాష్ట్రాల నుండి బాడీబిల్డర్లు ఈ ఈవెంట్లో పాల్గొన్నారు. అదనంగా, ఓవరాల్ విజేతలకు 50,000 నగదు బహుమతి అందించబడింది మరియు ప్రతి విభాగంలో మొదటి మూడు విజేతలు ఒక్కొక్కరికి అందించబడింది. మహబూబ్నగర్లో ఈ ఈవెంట్ను నిర్వహించడం వెనుక ఉద్దేశం ఏమిటంటే, మహబూబ్నగర్ యువతకు ప్రేరణ అందించడం, తద్వారా వారు ఆల్కహాల్ మరియు ఇతర మాదకద్రవ్యాల నుండి ఇన్హెల్త్ మరియు ఫిట్నెస్ కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా దూరంగా ఉంటారు. యువతను చైతన్యపరిచేందుకు కాంగ్రెస్కు చెందిన ఎమ్మెల్యే మరియు కార్వాన్ఇంఛార్జి ఉస్మాన్ అల్హజ్రీ ఈవెంట్ ఆర్గనైజర్ మహమ్మద్ ఇమ్రాన్ జిమ్స్ అసోసియేషన్ సెక్రటరీ మహబూబ్ నగర్ టీమ్ షఫీ సామి పే., మిస్టర్ కాశీ విశ్వనాథ్ కట్టా మిస్టర్ ఉబైద్ అల్హజ్రీ, మిస్టర్ అబ్దుల్లా బాసాని, షానవాజ్ శ్రీ అబ్దుల్ రెహమాన్ అల్ హజారీ వసీం జమా రిజ్వాన్ శ్రీ సయ్యద్ యూసుఫ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## భారత బౌలర్ను చూసే నేర్చుకున్నా



భారత దిగ్గజ పేసర్ జహీర్ ఖాన్ను చూసే రివర్స్ స్వింగ్ బౌలింగ్ నేర్చుకున్నానని ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ అన్నాడు. 41 ఏళ్ల వయసులో అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్న ఈ ఇంగ్లండ్ స్టార్ పేసర్.. టెస్టుల్లో 700 వికెట్ల మైలురాయికి రెండు అడుగుల దూరంలో నిలిచాడు. ఇప్పటి వరకు 186 మ్యాచ్లో 698 వికెట్లు తీసాడు. భారత్తో ధర్మశాల వేదికగా జరిగే చివరి టెస్టో మరో రెండు వికెట్లు తీస్తే.. టెస్టో 700 వికెట్లు తీసిన తొలి పేసర్గా చరిత్రకెక్కుతాడు. ఓవరాల్గా ముత్తయ్య మురళీధరణ్, దివంగత షేన్ వార్న్ తర్వాత ఈ ఫీట్ సాధించిన మూడో బౌలర్గా నిలుస్తాడు. ఈ క్రమంలో అధికారిక బ్రాడ్కాస్టర్ జియో సినిమాతో మాట్లాడిన అండర్సన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

## గేమ్పాయింట్ బంజారా క్రీడా కేంద్రం ప్రారంభం



హైదరాబాద్ : హైదరాబాద్ లో మెరుగైన క్రీడా మౌలిక సదుపాయాలు, ప్రొఫెషనల్ శిక్షణను అందించే ప్రయత్నంలో భాగంగా నగరంలోని ప్రముఖ స్పోర్ట్స్ సర్వీసెస్ ప్రొవైడర్ గేమ్పాయింట్.. మెరిడియన్ పాఠశాల భాగస్వామ్యంతో నగరంలో తమ కొత్త క్రీడా కేంద్రాన్ని ప్రారంభించింది. గేమ్పాయింట్ బంజారా పేరిట బంజారాహిల్స్లోని మెరిడియన్ పాఠశాల ప్రాంగణంలో దీన్ని ఏర్పాటు చేసింది . హైదరాబాద్లో గేమ్పాయింట్కు ఇది తొమ్మిదో కేంద్రం కాగా, బంజారాహిల్స్ ప్రాంతంలో మొదటిది. పాఠశాల పిల్లలతో సహా అన్ని వయస్సుల వారిని వివిధ క్రీడల్లో ప్రోత్సహించడంతో పాటు అనేక క్రీడా క్రీడా కార్యకలాపాలల్లో పోటీపడేలా చేయాలనే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేసింది. మెరిడియన్ విద్యార్థులు పాఠశాల పూర్తయిన తర్వాత ఈ క్రీడా కేంద్రంలో క్రీడల్లో పాల్గొని, తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వీలు కలుగుతుంది. ఈ సెంటర్లో నలుగురు నిష్ణాతులైన కోచ్లు బాస్కెట్బాల్, టేబుల్ టెన్నిస్ కోచింగ్ అందిస్తారు. అన్ని వయసుల క్రీడా ఔత్సాహికులు గేమ్పాయింట్ యాప్ ద్వారా పాఠశాల సమయానికి ముందు, తర్వాత ఈ రెండు ఆటలతో పాటు పికిల్బాల్ను కూడా బుక్ చేసుకొని ఆడుకోవచ్చు. ఈ సెంటర్లో బాస్కెట్బాల్ కోర్ట్, ఐదు టేబుల్ టెన్నిస్ టేబుల్స్, రెండు పికిల్బాల్ కోర్టులు ఉంటాయి. బంజారాహిల్స్ ప్రాంతంలో నివసించే ప్రజలకు క్రీడల ఆనందాన్ని అందించేందుకు నగరంలో తమ తొమ్మిదో క్రీడా కేంద్రాన్ని ప్రారంభించినట్టు గేమ్ పాయింట్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో ఆదిత్య రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలోని ఇది మొట్టమొదటి ప్రొఫెషనల్ అకాడమీ కాడంతో ఇక్కడి స్థానికులపై ఇది శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. తమ విద్యార్థులకు, ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు కూడా క్రీడలను అందుబాటులో ఉంచాలని ఈ చొరవ తీసుకున్నామని, తద్వారా ప్రతి ఒక్కరూ అనేక క్రీడలను నేర్చుకునే, ఆస్వాదించే అవకాశాన్ని కల్పిస్తుందని మెరిడియన్ స్కూల్ తేజస్వి బుట్టా పేర్కొన్నారు.

## నిద్ర లేని రాత్రి గడిపా : ధ్రువ్ జురెల్



ప్రస్తుతం టీమిండియా యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ మారు మోగుతోంది. అరంగేట్ర సిరీస్లోనే అసాధారణ ప్రదర్శనతో మ్యాచ్ విన్నర్గా నిలిచిన జురెల్పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు అతను మరో ధోనీ అంటూ కితాబిచ్చారు. రాంచీ వేదికగా జరిగిన నాలుగో టెస్టో ధ్రువ్ జురెల్ కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు.ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో 177 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును కుల్దీప్ యాదవ్తో కలిసి ఆదుకున్నాడు. 90 పరుగులతో భారత్కు భారీ స్కోర్ అందించాడు. కీలకమైన రెండో ఇన్నింగ్స్లోనూ క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్కు వచ్చి 39 పరుగులతో అజేయంగా నిలిచి భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. అయితే రాంచీ టెస్ట్ సందర్భంగా రెండో రోజు ఆట ముగిసిన అనంతరం నిద్రలేని రాత్రి గడిపానని జురెల్ గుర్తు చేసుకున్నాడు. 'రెండో రోజు ఆట ముగిసిన అనంతరం నిద్ర లేని రాత్రి గడిపాను. క్రీజులో ఎక్కువ సేపు ఎలా ఉండాలి? జట్టుకు కావాల్సిన పరుగులు ఎలా చేయాలి? అని రాత్రంతా ఆలోచించాను.నేను ఎంత ఎక్కువ పరుగులు చేస్తే టీమిండియాకు అంత లక్ష్యం తక్కువ అవుతోందనే ఆలోచన నన్ను బాగా వెంటాడింది. దాంతో ఎలా బ్యాటింగ్ చేయాలనేదానిపై సుదీర్ఘంగా ఆలోచించాను. అన్నింటి కంటే ముఖ్యంగా టెయిలెండర్ల మద్దతు ఎలా అందుకోవాలి? వారు క్రీజులో నిలబడాలంటే ఏం చేయాలనేదానిపై నాతో నేను మాట్లాడుకున్నాను. టెయిలెండర్లకు వారి బ్యాటింగ్పై ఆత్మవిశ్వాసం కలిగిస్తే నా పని సులువు అవుతుందని భావించాను. క్రీజులో నిలబడితే.. బ్యాటింగ్పై నమ్మకం వస్తుందని చెప్పాను. ఎక్కువ సేపు క్రీజులో నిలబడేందుకు ప్రయత్నించండని చెప్పాను.'అని ధ్రువ్ జురెల్ చెప్పుకొచ్చాడు. భారత జట్టుకు ఎంపికయ్యాననే విషయం తెలిసి తమ కుటుంబం ఎంతో సంతోషానికి గురైందని ధ్రువ్ జురెల్ చెప్పుకొచ్చాడు. 'జట్టు నుంచి పిలువు రాగానే నేను మా తల్లిదండ్రులకు ఫోన్ చేశాను. వారి సంతోషం నన్ను సోషల్ మీడియాను చూసేలా చేసింది. మా అమ్మకు ఆట గురించి పెద్దగా తెలియదు. కానీ టీమిండియా అంటే తెలుసు.ఆమె క్రికెట్ పెద్దగా చూడదు. నేను ఔటైతే చాలా బాధపడుతుంది. ఆమె నేను ఎన్ని పరుగులు చేసాను.. ఎన్ని క్యాచ్లు తీసుకున్నాను అనేది మాత్రమే తెలుసుకుంటుంది.'అని ధ్రువ్ జురెల్ చెప్పుకొచ్చాడు.

## స్టేడియంలో ఆర్సీబీ ప్లేయర్కు మ్యారేజ్ ప్రపోజల్






ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ ఆసక్తికరంగా సాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆడిన రెండింట్లో గెలిచి నాలుగు పాయింట్లతో టాప్లో నిలిచింది. మంగళవారం గుజరాత్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ ఘన విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్లో ఫన్నీ మూమెంట్ చోటు చేసుకుంది.మ్యాచ్ను వీక్షించడానికి వచ్చిన ఓ అభిమాని ఆర్సీబీ ప్లేయర్ శ్రేయాంక పాటిల్కు మ్యారేజ్ ప్రపోజల్ చేశాడు. ఫ్లకార్డుపై 'విల్ యూ మ్యారీ మీ శ్రేయాంక పాటిల్' అంటూ సదరు అభిమాని రాసుకొచ్చాడు. దాన్ని గమనించిన కెమెరా సిబ్బంది ఫోకస్ చేస్తూ స్క్రీన్పై కనిపించేలా చేశారు. ఇది చూసి డగౌట్లో కూర్చున్న ఆర్సీబీ అమ్మాయిలు నవ్వుకున్నారు. శ్రేయాంక మాత్రం రియాక్ట్ కాలేదు. ఈ సంఘటన ఆర్సీబీ ఇన్నింగ్స్లో చోటు చేసుకుంది.

బెంగళూరుకు చెందిన బౌలింగ్ ఆల్రౌండర్ శ్రేయాంక ఇటీవలే టీమిండియాలో అడుగుపెట్టింది. గతేడాది డిసెంబర్లో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసింది. ఆస్ట్రేలియాతో వన్డే, ఇంగ్లండ్తో టీ20 ఫార్మాట్లో తొలి మ్యాచ్ ఆడింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 107 పరుగులే చేసింది. దయాలన్ హేమలత(31★, 25 బంతుల్లో ), హర్లీన్ డియోల్(22; 31 బంతుల్లో) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆర్సీబీ బౌలర్లలో సోఫీ మోలినక్స్(3/25) మూడు వికెట్లు, రేణుక సింగ్(2/14) రెండు , జార్జియో వేర్హమ్ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఆర్సీబీ.. స్మృతి మంధాన (43; 27 బంతుల్లో) మెరుపు బ్యాటింగ్తో 12.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. గుజరాత్ బౌలర్లలో అష్లే గార్డెనర్, తనూజ కాన్వేర్ల తలో వికెట్ దక్కింది. కెప్టెన్ స్మృతి మంధాన ఎదుర్కొన్న తొలి 4 బంతుల్లో మూడు బౌండరీలు బాదింది. సోఫీ డివైన్(6) విఫలమైనా.. సబ్బినేని మేఘన (36; 28 బంతుల్లో)తో కలిసి గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడింది.

హాఫ్ సెంచరీకి చేరువైన స్మృతి మంధానను తనూజ కాన్వేర్ రిటర్న్ క్యాచ్తో బోల్తా కొట్టింది. దాంతో రెండో వికెట్కు నమోదైన 40 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఎల్లిస్ పెర్రీ(23; 14 బంతుల్లో)తో కలిసి మేఘన విజయలాంఛనాన్ని పూర్తి చేసింది.

# ఆపరేషన్ వాలెంటైన్ ప్రేక్షకులు గర్వపడేలా వుంటుంది

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఎయిర్ ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్'. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సిద్దు ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు. గాడ్ బ్లెస్ ఎంటర్టైన్మెంట్, నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు. టీజర్, ట్రైలర్ ప్రమోషన్ కంటెంట్ ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకోవడంతో సినిమా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం మార్చి 1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో నిర్మాతలు సిద్దు ముద్దా, నందకుమార్ అబ్బినేని విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ చేసిన షార్ట్ ఫిల్మ్ నాకు, వరుణ్ కి చాలా నచ్చింది. దాన్నే ఫుల్ లెంత్ ఫీచర్ ఫిల్మ్ గా చేయాలనే ప్రయత్నాల్లో దర్శకుడు ఉన్నప్పుడు, నేను, వరుణ్ కలసి కథ విన్నాం. కథ విన్న వెంటనే మాకు చాలా నచ్చింది. వెంటనే సినిమా చేయాలని అనుకున్నాం. సోనీ పిక్చర్స్ నిర్మాణ భాగస్వామిగా రావడంతో తెలుగు, హిందీలో చాలా గ్రాండ్ రూపొందించాం. దర్శకుడు శక్తి ప్రతాప్‌కి చాలా క్లారిటీ వుంది. తన విజన్ క్లియర్‌గా వుంటుంది, సినిమాకి ఏం కావాలో తనకి చాలా స్పష్టంగా తెలుసు. అలాగే తనకు వీఎఫ్ఎక్స్ పై చాలా మంచి కమాండ్ వుంది. తను అదే నేపథ్యం నుంచి



వచ్చారు. ఫైటర్ తర్వాత ఇలాంటి భారీ ఎయిర్ సీక్వెన్స్‌తో ఇండియాలో వచ్చిన సినిమా ఇదే. సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. సినిమా చాలా గ్రాండ్ గా వచ్చింది. గ్వాలియర్ ఎయిర్ బేస్ లో సినిమాని షూట్ చేశాం. అందుకే విజువల్స్ అంత నేచురల్‌గా ఎఫెక్టివ్‌గా వచ్చాయి. దర్శకుడు టెక్నికల్ గా చాలా సౌండ్. అన్ని విభాగాల్లో చాలా జాగ్రత్తలు తీసుకున్నాడు. అవుట్ పుట్ చాలా అద్భుతంగా వచ్చింది. ఎయిర్ ఫోర్స్ అధికారులు సినిమా చూసిన తర్వాత చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఏం చెప్పారో అదే తీశారని ప్రసంశించారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో కూడా వారు చాలా సపోర్ట్ చేశారు. రియల్ ఎయిర్ బేస్ లో షూట్ చేయడం ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్. సైనికులు త్యాగాలని, ధైర్య సాహసాలని స్మరించుకుంటూ వాళ్ళ కథని ప్రేక్షకులకు చూపించాలనే గొప్ప ఉద్దేశంతో ఈ సినిమా చేశాం. 'ఆపరేషన్ వాలెంటైన్' చేస్తున్న క్రమంలో ఇలాంటి రియల్ హీరోస్ సినిమాలు మరిన్ని చేయాలనే స్ఫూర్తి కలిగింది. తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది. ఇప్పటికే అక్కడ చాలా బాగా ప్రమోషన్స్ జరిగాయి. వరుణ్ గారు అక్కడ చాలా ఇంటర్వ్యూస్ లో పాల్గొన్నారు. అక్కడి నుంచి చాలా మంచి రెస్పాన్స్ వుంది. ప్రిమియర్స్ కూడా ప్లాన్ చేస్తున్నాం.

## కామెడీ, సస్పెన్స్ ల
## రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి ట్రైలర్

వెంకట శివ సాయి పిల్మ్స్ పతాకంపై మణికొండ రంజిత్ సమర్పణలో సత్యరాజ్ ను దర్శకుడిగా పరిచయం చేస్తూ.. ముత్యాల రామదాసు గారు మరియు నున్నా కుమారి గారు సంయుక్తంగా నిర్మించిన చిత్రం రాజుగారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి. నూతన తారలు రవితేజ నున్నా హీరోగా, నేహ జురెల్ హీరోయిన్ గా నటించారు. యువ ప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్న రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు విశేష స్పందన లభించింది. ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ ఆ అంచనాలను రెట్టింపు చేసేలా ఉంది. హైదరాబాద్ లోని 'రాజు గారి అమ్మాయి – నాయుడు గారి అబ్బాయి'



ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. తెలుగు సినీ దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్ గారి చేతుల మీదుగా ట్రైలర్ విడుదలైంది. ఈ తరం ప్రేక్షకులకు ఈ సినిమా కొత్త అనుభూతిని కలిగిస్తుందని చిత్ర బృందం ముందునుంచి చెబుతున్నట్టుగానే రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి ట్రైలర్ ఎంతో వైవిధ్యంగా ఉంది. లవ్, కామెడీ, సస్పెన్స్ వంటి అంశాలతో రూపొందిన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. పల్లెటూరు నేపథ్యంలో సాగే హాస్య సన్నివేశాలతో వినోదభరితంగా ట్రైలర్ ప్రారంభమైంది. నాయికా నాయకుల మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు మెప్పించాయి. సాఫీగా సాగిపోతున్న ట్రైలర్ కథానాయిక హత్యతో ఒక్కసారిగా ఊహించని మలుపు తిరిగింది. ఆమెను కథానాయకుడే చంపాడని, పోలీసులు అతని కోసం వెతుకుతుంటారు. అసలు రాజు గారి అమ్మాయి ఎలా చనిపోయింది? నాయుడు గారి అబ్బాయే ఆమెను హత్య చేశాడా? హత్యకు కారణమేంటి? అనే ప్రశ్నలను రేకెత్తిస్తూ ట్రైలర్ ను ముగించిన తీరు కట్టిపడేసింది.00

## న్యూజిలాండ్‌లో కన్నప్ప సెకండ్ షెడ్యూల్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప రెండో షెడ్యూల్ను ప్రారంభించారు. ఈ మేరకు చిత్రయూనిట్ న్యూజి లాండ్కు వెళ్లింది. అక్కడ రెండో షెడ్యూ ల్ను ప్రారంభించినట్టుగా తెలిపారు. ఆల్రెడీ న్యూజిలాండ్లో 90 రోజుల పాటు నిర్విరామంగా ఫస్ట్ షెడ్యూల్ను కంటిన్యూ చేశారన్న సంగతి తెలిసిందే. ఫస్ట్ షెడ్యూల్ అయ్యాక చిత్రయూనిట్ అంతా ఇండియాకు తిరిగి వచ్చింది. కాస్త గ్యాప్ తీసుకున్న కన్నప్ప టీం మళ్లీ ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ను గ్రాండ్గా ప్రారంభిం చింది. ఈ మేరకు న్యూజిలాండ్లో దిగిన విష్ణు మంచు ఓ వీడియోను షేర్ చేశారు. ఇందులో మోహన్‌బాబు, విష్ణు మంచు కనిపిస్తున్నారు. ఈ రెండో షెడ్యూల్లో ఒళ్లు గగు ర్పొడిచే సీన్లను చిత్రీకరిస్తున్నట్టుగా తెలుస్తోంది. కన్నప్ప సినిమాపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అంచనాలున్నా యన్న సంగతి తెలిసిందే. ఇది వరకు ఎన్నడూ చూడని ఓ దృశ్యకావ్యంగా కన్నప్ప మూవీని తెరకెక్కిస్తున్నారు. న్యూజిలాండ్, థాయ్లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, టెక్నిషియన్లతో షూటింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్లోని అందమైన ప్రదేశాల్లో సినిమాను షూట్ చేస్తున్నారు.



## ది గోట్ లైఫ్ ఎక్స్ క్లూజివ్ వెబ్ సైట్ లాంఛ్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా ఎక్స్ క్లూజివ్ వెబ్ సైట్ ను లాంఛ్ చేశారు మూవీ టీమ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఈ సినిమాను వరల్డ్ క్లాసిక్ మూవీ లారెన్స్ ఆఫ్ అరేబియాతో పోల్చారు. ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తుందని ఏఆర్ రెహమాన్ చెప్పారు. ఈ ఆస్కార్ విన్నర్ సంగీతాన్ని అందించిన ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ ను మార్చి 10న గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు. సినిమా మార్చి 28న ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో థియేటర్స్ లోకి రాబోతోంది. ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ తో పాటు హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటించారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మించింది.



## భూతద్ధం భాస్కర్ నారాయణ అవుట్ పుట్ అద్భుతం

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్ధం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో అలరించిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెంచింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యం ప్రీరిలీజ్ ట్రైలర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ప్రీరిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హీరో శివ కందుకూరి మాట్లాడుతూ.. ఈ సినిమా ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులు అద్భుతంగా రిసీవ్ చేసుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా కంటెంట్ కు అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రీరిలీజ్ ట్రైలర్ కూడా మీ అందరికీ నచ్చడం చాలా సంతోషంగా వుంది. సినిమా ప్రమోషన్స్‌ని చాలా యూనిక్ చేశాం. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా చాలా మంచి స్పందన వచ్చింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమా చాలా నమ్మకంగా వున్నాం. మా సినిమాని ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారనే నమ్మకం వుంది. మాకు పరిశ్రమ నుంచి కూడా మంచి ఆదరణ దొరికింది. చాలా మంది సపోర్ట్ చేశారు. ఓటీటీ డీల్ క్లోజ్ అవ్వడంతో మా సినిమాపై మరింత నమ్మకం పెరిగింది. గీతా డిస్ట్రిబ్యూషన్ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇవన్నీ మాకు మరింత నమ్మకాన్ని పెంచింది. దర్శకుడు నిర్మాతలకు టీం అందరికీ థాంక్స్. మార్చి 1న సినిమా వస్తోంది. సక్సెస్ మీట్ లో కలుద్దాం' అన్నారు.




## పి.వి.నరసింహారావు బయోపిక్ హాఫ్ లయన్

మాజీ భారత ప్రధాని పి.వి. నరసింహారావుగారికి ఇటీవల దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించిన సంగతి తెలిసిందే. 1991 నుంచి 1996 వరకు ఆయన అందించిన విశేష సేవలకుగానూ భారత ప్రభుత్వం ఆయనకు దేశంలోనే అత్యున్నతమైన పౌర పురస్కారం భారతరత్న అవార్డును ప్రకటించింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను మార్చి కొత్తపుంతలు తొక్కించటంలో ఆయనెంతో కీలకంగా వ్యవహరించారు.

ఇదే సమయంలో ఆహా స్టూడియో, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ కలిసి మన మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు బయోపిక్ హాఫ్ లయన్‌ను రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. పలు భాషలలో రూపొందుతున్నఈ బయోపిక్ పి.వి.నరసింహారావు జీవిత చరిత్రను వివరిస్తుంది.

ప్రముఖ రచయిత వినయ్ సీతాపతి రచించిన 'హాఫ్ లయన్' పుస్తకం ఆధారంగా, జాతీయ అవార్డు గెలుచుకున్న ప్రకాష్ ఝా ఈ సిరీస్కు రూపోందిస్తున్నారు. ప్రస్తుతం ఈ పాన్ ఇండియాన్ సిరీస్ ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈ సిరీస్ను విడుదల చేయబోతున్నారు.




## శ్రీ విష్ణు, హసిత్ గోలి కాంబో

హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి ఫస్ట్ కొలాబరేషన్‌లో 'రాజ రాజ చోర'చిత్రంతో నవ్వుల వర్షం కురిపించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం మళ్లీ కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. బ్యానర్ ప్రొడక్షన్ నెం 32 అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. అనౌన్స్మెంట్ పోస్టర్ చాలా ఫన్ జనరేట్ చేస్తోంది. ఈ సినిమా టైటిల్ని రేపు శ్రీవిష్ణు పుట్టినరోజు సందర్భంగా ప్రకటించనున్నారు. దానికి నామకరణం ఈవెంట్ అని పేరు పెట్టారు. ఇది అచ్చతెలుగు సినిమా అని చెప్పడమే దీని ఉద్దే శం.' అని పోస్టర్ పై రాసుంది. పోస్టర్ సూచించినట్లుగా ఈ కొత్త చిత్రం బిగ్గర్ ఎంటర్టైనర్గా ఉండబోతోంది. సూపర్ హిట్ రాజ రాజ చోరాతో ఆకట్టుకున్న హసిత్ గోలీ శ్రీవిష్ణును హిలేరియస్ పాత్రలో ప్రజెంట్ చేయడానికి మరొక వినోదాత్మక, విన్నింగ్ స్క్రిప్ట్ను సిద్ధం చేశారు. మరోవైపు, శ్రీవిష్ణు తన గత చిత్రం 'సామజవరగమన' బ్లాక్బస్టర్గా సక్సెస్ తో టాప్ ఫామ్లో వున్నారు.




## ఎన్.శంకర్ నిర్మాతగా హిస్టారికల్ వెబ్ సీరీస్‌లు

మనం తెరకెక్కించే సినిమాలో వాణిజ్య అంశాలతో పాటు సామాజిక ప్రయోజనం కూడా వుండాలని నమ్మే దర్శకుల్లో ఎన్.శంకర్ అగ్రగణ్యుడు. ఎన్కౌంటర్, శ్రీరాములయ్య, జయం మనదేరా, ఆయుధం, భద్రాచలం, జై భోలో తెలంగాణ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు దర్శకత్వం వహించారు ఎన్.శంకర్. ఆయన ప్రతి సినిమా ఇప్పటికీ ప్రతి తెలుగువాడి మనసులో చెరగని ముద్ర వేసుకుంది. అయితే తాజాగా ఆయన పలు వెబ్సీరీస్ లను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఎన్.శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియోబ్యానర్లో ఆయన నిర్మాతగా, ఆయన దర్శకత్వ పర్యవేక్షణలో చారిత్రాత్మక కథాంశాలతో రూపొందనున్న మూడు వెబ్సీరీస్ల విశేషాలు గురించి ఎన్.శంకర్ తెలియజేశారు.



## కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు

ప్రసిద్ధ గాయకులు, భగవద్గీతా గాన, ప్రవచన, ప్రచార కర్త, 'భగవద్గీతా ఫౌండేషన్' వ్యవస్థాపకులు డా ఎల్ వి గంగాధర శాస్త్రి కి భారత దేశవు ప్రతిష్ఠాత్మక 'కేంద్ర సంగీత నాటక అకాడమీ' అవార్డు లభించింది. 2023 సంవత్సరానికి గాను – ఇతర ప్రధాన సంప్రదాయ సంగీత విభాగం లో ఆయనకు ఈ 'అకాడమీ పురస్కారం' లభించింది. తాను అభ్యసించిన కర్ణాటక శాస్త్రీయ సంగీతం తో – భారత దేశవు ఆధ్యాత్మిక సారమైన భగవద్గీత లోని 700 శ్లోకాలలో ఘంటసాల స్వరపరచి పాడిన 108 శ్లోకాలను ఆయన గౌరవార్థం యథాతథం గా పాడడం తో పాటు, మిగిలిన 594 శ్లోకాలను స్వీయ సంగీతం లో, తెలుగు తాత్పర్య సహితం గా గానం చేసి, అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డు చేసి, 'భారతీయ గాయకుడి తొలి సంగీత భరిత సంపూర్ణ భగవద్గీత' గా శ్రీ శ్రీ శ్రీ విశ్వేశ తీర్థ స్వామి, డా ఏ పి జె అబ్దుల్ కలాం చేతుల మీదుగా విడుదల చేసి, అంతటితో తన బాధ్యత తీరిపోయిందని భావించకుండా, స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణం కోసం గీతా ప్రచారానికే తన జీవితాన్ని అంకితం చేసినందుకు గంగాధర శాస్త్రి కి ఈ అవార్డు దక్కింది.



## అరి వినోద్ వర్మ క్యారెక్టర్ ఫస్ట్ లుక్

ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేష మారంరెడ్డి నిర్మిస్తున్న సినిమా అరి. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పేపర్ బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. అరి సినిమా నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన క్యారెక్టర్ లుక్స్, ట్రైలర్, సాంగ్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో ఓ ముఖ్య పాత్రలో నటించిన వినోద్ వర్మ క్యారెక్టర్ ఫస్ట్ లుక్‌ను ఇవాళ విడుదల చేశారు. ఓ పెద్ద లైబ్రరీలో ఇంపార్టెంట్ విషయాలు నోట్ చేసుకుంటున్న వినోద్ వర్మ స్టిల్ ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తోంది. అరి సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. ఈ మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది. త్వరలోనే అరి సినిమాను గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా హిందీ రీమేక్ పై బాలీవుడ్ స్టార్ హీరో అభిషేక్ బచ్చన్ ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే అరి సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు.



## మాటతో నేను చేస్తున్న సేవలకు నా జీవితం ఆనందంగా మారిపోయింది



మాట (మన అమెరికా తెలుగు అసోసియేషన్) ఆధ్వర్యంలో అద్భుతమైన సేవా కార్యక్రమాలు ఫిబ్రవరి 17 నుండి మార్చి 10 వరకు జరగనున్నాయి. కార్యక్రమంలో భాగంగా ఈ రోజుతో కోట్ల విజయభాస్కర రెడ్డి స్టేడియంలో జరగుతున్న కంటి కాటరాక్ట్ ఆపరేషన్ల క్యాంప్ ముగిసింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా మాట అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని మాట్లాడుతూ మాట (మన అమెరికా తెలుగు అసోసియేషన్) ప్రారంభించిన పదినెలల్లోనే 22 బ్రాంచిలను దాదావు 5000 మందితో అనేక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇండియాలో ఈ నెల 17న వరంగల్లో 500 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు మరియు జనరల్ మెడిసిన్ ట్రీట్మెంట్లు చేశాము. 18న ఆశలపల్లిలో మరో 300 మందికి క్యాన్సర్ టెస్టుతో పాటు జనరల్ టెస్టు కూడా చేసి మందులను ఉచితంగా పంచిము. అలాగే 19న కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో శంకర్ నేత్రాలయ వారితో కలిసి కంటి ఆపరేషన్లకు సంబంధించి 2300మంది వరకు టెస్టు చేశాము. దాదావు 200 మందికి ఆపరేషన్లు నిర్వహించి 100 మందికి ఉచిత కళ్లజోళ్లను పంపిణి చేశాము. మరో 250 మందిని చెన్నైకి పంపించి వైద్యం చేయిస్తున్నాం. ఇదంతా చేయటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది అని మాట అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని అన్నారు. ఫెస్టివల్స్ ఫర్ జోయ్ అధ్యక్షురాలు సుమ కనకాల మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయాలంటే ఎంతో మానవత్వం ఉండాలి. అలాంటి మానవత్వం ఉన్న ఎంతో మంది కలిసి చేయబట్టే దాదావు 2000మందికి పైగా ఈ రోజు ఐ స్క్రీనింగ్ టెస్టు చేయగలిగారని దాదావు 195 ఆపరేషన్లు జరిగినందుకు శంకర్ నేత్రాలయ టీమ్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా అన్నారు.

## మార్చి 10న సేవ్ ద టైగర్స్ సీజన్ 1 స్ట్రీమింగ్



సూపర్ హిట్ వెబ్ సిరీస్ సేవ్ ద టైగర్స్‌ను మార్చి 10వ తేదీ వరకు ఉచితంగా చూసే అవకాశం కల్పిస్తోంది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. సేవ్ ద టైగర్స్ సీజన్2 త్వరలో రాబోతున్న నేపథ్యంలో ఈ ఆఫర్ ఇస్తోంది. ఈ సిరీస్‌లో ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, దేవయాని ప్రధాన పాత్రల్లో నటించారు. సేవ్ ద టైగర్స్ వెబ్ సిరీస్ గతేడాది స్ట్రీమింగ్‌కు వచ్చి ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. భార్యభర్తల మధ్య జరిగే భిన్నమైన కథల ఆంథాలజీగా రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకు లను ఎంటర్ టైన్ చేసింది. మహి వి. రాఘవ్, చిన్నా వాసుదేవరెడ్డి నిర్మించిన వెబ్ సిరీస్‌కు తేజ కాకుమాను దర్శకత్వం వహించారు. ఫస్ట్ సీజన్ కు వచ్చిన రెస్పాన్స్ తో సేవ్ ద టైగర్స్ సీజన్ 2 మీద మంచి అంచనాలు ఉన్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్ రీచ్ అయ్యేలా సీజన్2 ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. త్వరలోనే సేవ్ ద టైగర్స్ సీజన్ 2 స్ట్రీమింగ్ డేట్‌ను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అనౌన్స్ చేయనుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044